మనం
నిజామాబాద్
కామారెడ్డి - ఆదిలాబాద్ - నిర్మల్

బుధవారం | 3 జనవరి | 2018 | పేజీలు : 16



శ్రీరాములును అభినందిస్తున్న నిజామాబాద్ ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

జిల్లా అభివృద్ధి ప్రణాళికలతోనే ముడిపడి ఉంది ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

వివరాలు 2 లో..

ఇంటింటికీ తాగునీరు అందిస్తాం

మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



కామారెడ్డిప్రతినిధి, జనవరి 2 మనంన్యూస్: ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనే మొదటిసారిగా మిషన్ భగీరథ పథకంలో భాగంగా బాన్సువాడ మండలం దేశాయిపేట గ్రామంలో ఇంటింటికి తాగునీరు సరఫరాను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. గ్రామంలో మొత్తం 704 ఇళ్ళలో కుళాయిలు బిగింపు నూతన సంవత్సరం సందర్భంగా దేశాయిపేట గ్రామ ఆడబిడ్డలకు బహుమతిగా ప్రారంభించారు. జిల్లాలో మొత్తం 832 నివాస సముదాయాలకు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా కామారెడ్డి జిల్లా మొత్తానికి మిషన్ భగీరథ ద్వారా నీరందించడానికి మొత్తం రూ. 2వేల కోట్లు ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం పెడుతుందన్నారు. ఇంట్లో మహిళల కష్టాలకు సెలవు, కుళ్ళాయిల దగ్గర కొట్లాటలు ఇక ఉండవు. దేశంలోనే ఏ వ ు ఖ్య వ ం ం త్రి చే య ా ని సాహసం ఇంటింటికి తాగునీరు రూ. 40వేల కోట్లతో మిషన్ భగీరథ నిర్మాణం రాష్ట్రంలోని మొత్తం కోటి ఇళ్ళకు స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి మిషన్ భగీరథ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి చూసిపోతున్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత ముఖ్యమంత్రి దేనన్నారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 70697 ఇళ్ళు ఉన్నాయి. మరొకనెల రోజుల్లో అన్ని పనులను పూర్తి చేసి ఇంటింటికి తాగునీరు అందిస్తామని, మనిషికి ముఖ్యమైనది తాగునీరు, స్వచ్ఛమైన గాలి, కలుషితం లేని ఆహారం, వ్యవసాయ రంగానికి ఉచితంగా 24 గంటలు విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, 70ఏళ్ళు రాజకీయం చేసిన నాయకులు కూడా ఊహించలేదు. వచ్చే ఏడాది నుంచి కాళేశ్వరం ద్వారా గోదావరి నీటితో నిజాంసాగర్ ప్రాజెక్టును నింపి ఏటా రెండు పంటలకు నీరందిస్తామన్నారు.

ముందస్తు

మిగతా 2 లో..



అభినందిస్తున్న ఎంపి కవిత, సహకరించిన సిబ్బంది

రాష్ట్రస్థాయిలో జిల్లా కలికితురాయి

- 6సార్లు రాష్ట్రస్థాయి అవార్డు 'స్త్రీ' నిధి లక్ష్యాన్ని మించాం
- సామాన్య మహిళలకు సహరా చేయూత
- డ్వామా పిడి వెంకటేశ్వర్లు

నిజామాబాద్ టౌన్, జనవరి 2 మనంన్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లా డిఆర్‌డిఎ, ఐకెపి ద్వారా స్వయం సహాయ సంఘాలకు 'స్త్రీ నిధి' సహరా ఇస్తూ ఆదుకుంటూ, మహిళలను ఆర్థికపరంగా స్వావలంబనతో మహిళలు బలపడ్తున్నాయని, 6సంవత్సరాలు వరుసగా రాష్ట్ర స్థాయిలో పిడితో సమ ఏడుగురు ఉద్యోగులు అహరిరాత్రులు కష్టపడి జిల్లాను అగ్రగామిలో ఉంచడం సిబ్బంది నీతి నిజాయితీ నమ్మకం అంకిత భావంతో పని చేసి

మిగతా 2లో..

కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

జిల్లా పౌరసంబంధాల అధికారి పద్మ





కలెక్టర్ సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ సత్తయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎం.పద్మ

కామారెడ్డి ప్రతినిధి, జనవరి 2 మనంన్యూస్ : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ ఎస్. సత్తయ్యను తన ఛాంబర్‌లో జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం. పద్మ, సహాయ పౌర సంబంధాల అధికారి పి. వెంకటేశ్వరరావు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటింటికీ త్రాగు నీరందిస్తాం

మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడిగా రైతులకు ఎకరాకు రూ. 8వేలు అందిస్తామని, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం శరవేగంగా సాగుతుంది. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎన్. సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ సత్తయ్య, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సంపత్ గౌడ్, గ్రామస్తులు, ప్రజాప్రతినిదులు, అధికారులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి ప్రణాళికలతోనే ముడిపడి ఉంది

జిల్లా కలెక్టర్ రవీందర్‌రెడ్డి


నిజామాబాద్ టౌన్, జనవరి 2 మనంన్యూస్ : నిజామాబాద్ పట్టణంలో మంగళవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి అభినందించారు. జిల్లా అభివృద్ధి ప్రణాళికలతోనే ముడిపడి ఉందని, అభివృద్ధి కార్యక్రమ నిధులు సిపివో ఆఫీస్ ద్వారా ఎమ్మెల్యేలు, ఎంపి ల్యాండ్ ఫండ్స్ ప్రభుత్వ నిధులు, సంక్షేమ కార్యక్రమాలు బాగా నిర్వహిస్తున్నందున నూతన సంవత్సర శుభాకాంక్షలు తీసుకొని అభివృద్ధి తోడ్పడవలసిందిగా కలెక్టర్ సిపివో శ్రీరాములును కోరారు.

మైన్స్ అధికారి సత్యనారాయణకు అభినందన



నిజామాబాద్ టౌన్, జనవరి 2 మనంన్యూస్ : నిజామాబాద్ పట్టణంలో ప్రగతిభవన్ ప్రజావాణిలో జిల్లా మైన్స్ అధికారిని జిల్లా కలెక్టర్ రవీందర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు బొకే తీసుకొని, జిల్లా ఇసుక పర్మిషన్‌లో పారదర్శకత జవాబుదారితనం పెంచి, శాఖకు మంచి పేరు తేవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఎఎస్సై విఠల్, హోంగార్డులను అభినందించిన కలెక్టర్



నిజామాబాద్ టౌన్, జనవరి 2 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణంలో మంగళవారం ప్రజావాణి ప్రగతిభవన్‌లో నూతన సంవత్సర సందర్భంగా పలువురు అధికారులు జిల్లా కలెక్టర రవీందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టరేట్‌ను, విజ్ఞప్తిదారులను పద్దతిలో ఉంచేది పోలీసులు హోంగార్డులను కలెక్టర్‌కి శుభాకాంక్షలు అందజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఎఎస్సై విఠల్, ఇద్దరు పోలీసు కానిస్టేబుల్స్, రెగార్డులు ప్రమీల, శాంతస్వరూప, సరిత, రేణు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో జిల్లా కలికితురాయి

(మొదటి పేజీ తరువాయి)

చరిత్ర సృష్టించా మని పిడి వెంకటేశ్వర్లు వివరించారు. నిజామాబాద్ జిల్లాలో 40 స్వయం గ్రూపులు ఉన్నాయని, 13,529 గ్రూపులకు లోన్లు ఇచ్చామని, లక్ష్యాన్ని మించి లోన్లు ఇచ్చామని, రికవరీ వందశాతం ఉందని, 201617 సంవత్సరంలో 113 కోట్లు, 40వేల 144 సభ్యులకు లోన్లు విజయం సాధించారని, ఎంతో వందలాది ఆర్థిక సహాయం చేస్తున్నారని, వీటిలో టెల్, సామిల్లు, కిరాణ, స్టీలు దుకాణం, ఆర్థికంగా ఎదిగారని, నిర్దిష్ట కాలంలో బ్యాంకు రుణాలు చెల్లించి జిల్లా ఖ్యాతిని దశదిశా నెలకొల్పారని పిడి వెంకటేశ్వర్లు తెలిపారు. విజయాలకు పిడి వెంకటేశ్వర్లుతో సిబ్బందిలో రికవరీ పద్మయ్య, ఉత్తమ ఎపియం అనిల్‌కుమార్, ఉత్తమ ఏరియా కో ఆర్డినేటర్‌గా భీమ్‌గల్ నుంచి నూకల శ్రీనివాస్, బ్యాంకు సేవల్లో స్త్రీ నిధి ఉద్యోగి పద్మ, బిసి సెంటర్ సేవా కేంద్ర ఆంధ్రాబ్యాంకు సహకరించారని వీరందరిని ఉత్తములుగా గుర్తిస్తున్నామని పిడి అన్నారు.



స్త్రీనిధి సిబ్బంది

కలెక్టరేట్ దేవిమాత ఆలయానికి స్లాబ్



స్లాబ్ పనులను పరిశీలిస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

నిజామాబాద్ టౌన్, జనవరి 2 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రగతిభవన్ కార్యాలయం ముందు కలెక్టర్, ఎంపి, ఎమ్మెల్యే నిధులు టిఎన్జీవోఎస్ ఉద్యోగుల విరాళాలతో 15లక్షల మేరకు నిర్మాణ వ్యయం ఉందని జిల్లా కలెక్టర్ రవీందర్ రెడ్డి వివరించారు. ఈకార్యక్రమం గత నెలలో శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని నిధులు కేటాయించారని, విగ్రహానికి డిండి శ్రీనివాస్ దాతగా ఉన్నారని, గోసందత్తు శాస్త్రి, శ్రీనివాస్ పూజారులు తెలిపారు. నిర్మాణ బాధ్యతలు పిడబ్ల్యుడి ఈఈ హన్మంత్‌రావు, టిఎన్జీవోఎస్ పర్యవేక్షణలో కొనసాగుతున్నాయని కలెక్టర్ అన్నారు. ఈకార్యక్రమంలో టిఎన్జీవోఎస్ అధ్యక్షులు అలుక కిషన్, అధికారులు, అనధికారులు, పిడి డ్వామా వెంకటేశ్వర్లు, ఐకెపి ఉద్యోగ సంఘ అధ్యక్షుడు రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వాహనం మంజూరు

అభినందించిన ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

నిజామాబాద్ టౌన్, జనవరి 2 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రవీందర్ రెడ్డి సాయిలును అభినందించి వాహనం ఏశాఖలో అయినా ఏర్పాటు చేసి ఆదుకుంటామని, నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పథకాలు వినియోగిం చుకొని ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయంశక్తి పై అధారపడాలని యువతనుద్దేశించి అన్నారు. ఈకార్యక్రమలో నవీపేట ఎంపిడివో సాజిద్‌అలీ, జిల్లా కలెక్టర్‌కుసాయిలు అప్లికెంట్ పరిచయం చేస్తూ 11లక్షలు వాహనానికి 5లక్షలు రూపాయలు సబ్సిడీ ఇచ్చామని ఎంపిడివో అన్నారు.



వాహనం మంజూరు చేసిన ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

ప్రజావాణిలో రెండు ఫిర్యాదులు

ఎడపల్లి, జనవరి 02, మనం న్యూస్ : సోమవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఉండటంతో ఎడపల్లి మండల కేంద్రంలో మంగళవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బ్రహ్మణ్‌పల్లి గ్రామం నుండి ప్రజావాణి కి 2 ఫిర్యాదులు వచ్చినట్లు తహశీల్దార్ లత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి మండల అధికారులు ఎవ్వరు హాజరుకావడం లేదని తెలిపారు. హాజరు కాని అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు పంపిస్తామని ఆమె తెలిపారు.

ఫిషరీస్, పరిశ్రమలకు కలెక్టర్ శుభాకాంక్షలు

నిజామాబాద్ టౌన్, జనవరి 2 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణంలో మంగళవారం ప్రజావాణి ప్రగతిభవన్‌లో జిల్లా మత్స్య పరిశ్రమ (ఫిషరీస్) ఎడి. మహిపాల్ శుభాకాంక్షలు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారులకు చేపలు అందజేసే కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకొని జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తోందని, ఈ కార్యక్రమానికి మంచిపేరు తీసుకురావాలని అధికారులను జిల్లా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ శాంతిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన సదస్సు

ఆర్మూర్ ప్రతినిధి, జనవరి 2 మనంన్యూస్: ఆర్మూర్ పట్టణంలోని 13వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షణలో భాగంగా కాలనీవాసులకు మున్సిపల్‌చైర్‌పర్సన్ స్వాతిసింగ్‌బబ్లు మంగళవారం అవగాహన కల్పించారు. 13వ వార్డులో పర్యటిస్తు కాలనీ ప్రజలకు స్వచ్ఛ సర్వేక్షణపై మున్సిపల్‌చైర్మన్ అవగాహన కల్పించారు. మున్సిపల్ చైర్మన్ వెంట కౌన్సిలర్ వన్నెల్‌దేవి లతరాము, మున్సిపల్ ఏఈ దీప్‌చంద్, 6వ సానిటేషన్ ఇన్స్‌పెక్టర్ వెంకన్న, టీపీపీవో, మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ లేబర్‌లు పాల్గొన్నారు.

13వార్డులో మహిళలతో సమావేశం ఏర్పాటు చేసిన మున్సిపల్‌చైర్మన్

పట్టణంలోని 13వార్డులో మహిళలతో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతిసింగ్‌బబ్లు మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. స్వాతిసింగ్‌బబ్లు మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా తడిపొడి చెత్త పేరుకుపోకుండా శుభ్రంగా ఉంచాలని కాలనీ మహిళలకు మున్సిపల్ చైర్మన్ సూచించారు.



13వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ స్వాతిసింగ్‌బబ్లు

మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలివ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న పీవోడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.గోదావరి

ఆర్మూర్ ప్రతినిధి, జనవరి 2 మనం న్యూస్: రాష్ట్రంలో గల పొదుపు మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తామని ప్రభుత్వ మాటలు ఏమయ్యాయని పీవోడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.గోదావరి అన్నారు. ప్రగతి శీల మహిళ సంఘం(పీవోడబ్ల్యు) ఆర్మూర్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో కుమార్ నారాయణ భవన్‌లో మహిళ సంఘాలకు రుణాలు, వడ్డీలు అంశంపై నిర్వహించిన సదస్సుకు ముఖ్యవక్తగా హాజరైన వి.గోదావరి మాట్లాడుతూ మహిళ సంఘాలకు పొదుపు ఖాతాలు తీసి పాలవల వాడ్డీతో రుణాలు ఇచ్చే వారిని అట్లాంటిది తెలంగాణ ప్రభుత్వం వచ్చక వడ్డీలేని రుణాలు అని ఊదరగొట్టి వడ్డీ లేని రుణాలు లేక ఆయా మహిళ సంఘాల సభ్యులు రెండు చొప్పున వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి ప్రభుత్వం నెట్టిందని వారు అన్నారు. ప్రభుత్వం ఆయా మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు ఎన్ని ఇచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.సత్తెక్క, ఏరియా అధ్యక్షురాలు జి.పద్మ, ఉపాధ్యక్షురాలు ఎన్.లక్ష్మి, నాయకురాలు పుష్ప, సునీతతో పాటు 150 మంది మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ లక్కారం విజయలక్ష్మీ

పంచాయతీలో గ్రామ సభ

ఆర్మూర్ ప్రతినిధి, జనవరి 2 మనంన్యూస్: ఆర్మూర్ మండలం పెర్కిట్ కొటార్మూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ జరిగింది. మంగళవారం సర్పంచ్ లక్కారం విజయలక్ష్మీ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించగా ప్రజలు పాల్గొని వారి సమస్యలను వివరించారు. కార్యదర్శి జి.శ్రీనివాస్ గ్రామపంచాయతీ జరిగిన పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు, ఐకేపీ సిబ్బంది, అంగన్‌వాడి కార్యకర్తలు, కారోబార్ రాజశేఖర్; పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

టాప్ 20లో బాలల సైన్స్ కాంగ్రెస్ కామారెడ్డికి

కామారెడ్డి ప్రతినిధి, జనవరి 2, మనం న్యూస్ : అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబారిపేట్‌కి చెందిన 9వ తరగతి విద్యార్థి బి.మహేంధర్ రెడ్డి బృందం రూపొందించిన మోడిఫైడ్ బ్యాలెన్స్ షిప్ ఫిడ్ అనే ప్రాజెక్టు జాతీయ స్థాయిలో వచ్చిన 800 ప్రాజెక్టులలో టాప్ 20లో నిలిచింది. తెలంగాణ నుండి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఏకైక ప్రాజెక్టు ఇదే కావడం విశేషం. ఈ సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో చిన్నారి మహేంధర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యనారాయణ, జిల్లా విద్యాధికారి పి.మదన్ మోహన్ అభినందించారు. అదే విధంగా దక్షిన భారత సైన్స్‌ఫేర్‌లో ఎంపికైన 7 ప్రాజెక్టులలో 4 ప్రాజెక్టులు కామారెడ్డి జిల్లాకే చెందినవి కావడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వి.రమణ రెడ్డి, గైడ్ టీచర్ రఘు, ఎన్‌సిఎస్‌సి జిలా కోఆర్డినేటర్ సిద్దరాం రెడ్డి, సెక్టోరల్ ఆఫీసర్ గంగాకిషన్, అనంత రావు, అంబారిపేట్ సర్పంచ్ కుంట గంగవ్వ కిష్టయ్యలు పాల్గొన్నారు.

డంప్ యార్డు పరిశీలన



డంప్ యార్డును పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ స్వాతి సింగ్‌బబ్లు

ఆర్మూర్ ప్రతినిధి, జనవరి 2 మనం న్యూస్ : ఆర్మూర్ పట్టణంలోని డంప్‌యార్డును మున్సిపల్ ఛైర్‌పర్సన్ స్వాతిసింగ్‌బబ్లు మంగళవారం పర్యటించారు. పట్టణంలో తడి, పొడి చెత్తను లేబర్‌లతో వేరు చేయిస్తూ ఎరువు తయారీకి ప్రతిపాదనలు తయారు చేయిస్తున్నామన్నారు. ఆమె వెంట సానిటేషన్ ఇన్స్‌పెక్టర్ వెంకన్న, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

మెండోరలో గ్రామ సభ



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ కమలాదీప్‌సింగ్

భీమ్‌గల్, జనవరి 2 మనంన్యూస్: మండలంలోని మెండోర గ్రామంలోని గ్రామపంచాయతీలో మంగళవారం గ్రామసభను గ్రామ సర్పంచ్ కమలా దిప్‌సింగ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ కమలదీప్‌సింగ్ మాట్లాడు తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందామని, స్వచ్ఛ మెండోరగా నిలుస్తామని అన్నారు. అనంతరం మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మెండోర గ్రామపంచాయతీ పరిధిలోని దేవన్‌పల్లి గ్రామంలో తాగునీటి ఎద్దడి ఉందని బోరువె ాటర్ తీర్మాణం చేశారు. మెండోర గ్రామం నుంచి తాండాకు వెళ్లే వరకు బాగు లేకపోవడంతో మొరం వేసి రోడ్డును చదును చేయిస్తామని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ గ్రామసభలో గ్రామపంచాయతీ కార్యదర్శి జెకె.గంగాధర్, ఉపసర్పంచ్ లింబాద్రి, దీప్‌సింగ్, కారోబార్ బుజ్జి, గ్రామ ప్రజలు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

టీ మాస్ ఫోరం పోరాటాలు చేయడానికి సిద్ధం



మాట్లాడుతున్న టీమాస్ ఫోరంరాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యులు నాగేశ్వరరావు

బీబీపేట, జనవరి 2 మనంన్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలకు అరచేతిలో వైకుంతము చూపిస్తుందని టీమాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యులు నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం బీబీపేట మండల కేంద్రంలో గల వాణి విద్యాలయం పాఠశాలలో తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్య వేదిక (టీమాస్ ఫోరం) మండల సమావేశాన్ని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యురాలు సబిత సమావేశానికి అధ్యక్షతన వహించగా ఈ సమావేశానికి టీమాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యులు సిద్ధిరాములు, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లా స్టీరింగ్ కమిటి సభ్యులు సాప శివరాములు, ఎల్లయ్య, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వరావు, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, పద్మశాలి సంఘం నాయకులు జనార్ధన్, టీమాస్ కో కన్వీనర్ కొత్తల రాజం, ఎస్ఎఫ్ఐ మండలాధ్యక్షుడు భరత్, సహాయ కార్యదర్శి రిశికేష్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వెంకస్వామి, చారి, ఎమ్మార్పిఎస్ నాయకులు రాములు హాజరయ్యారు.

రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌ను ఆపాలి

ఇందల్‌వాయి, జనవరి 2 మనంన్యూస్: ఇందల్‌వాయి మండల కేంద్రంలో గల సాయిబాబా మందిరం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ నుంచి హైదరాబాద్‌కు నడుస్తున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌ను అన్ని రైల్వే స్టేషన్‌లలో ఆపాలని డిమాండ్ చేశారు. అలాగే మారుమూల ప్రాంతాలలో ప్రధాన కేంద్రమైన ఇందల్‌వాయి రైల్వే స్టేషన్‌లో రాయలసీమ ఎక్స్‌ప్రెస్ కాకుండా దేవగిరి ఎక్స్‌ప్రెస్ అన్నిరకాల రైళ్ళను ఆపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షులు పుట్ట గంగాధర్, నవీన్‌గౌడ్, కల్యాణ్, గ్రామశాఖ అధ్యక్షులు తోటచిన్నరాజన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నగేష్‌రెడ్డి

రైతులకు 12గంటల కరెంటు సరిపోతుంది

మాచారెడ్డి, జనవరి 2 మనంన్యూస్: వ్యవసాయానికి 24 గంటల కరెంటు అవసరం లేదని పగలు 8గంటలు, రాత్రి 4గంటలు సరిపోతుందని గ్రామసభ తీర్మానం చేసింది. మంగళవారం మాచారెడ్డి గ్రామంలో ఉప సర్పంచ్ అలీఖాన్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభతో పలు తీర్మానాలు చేశారు. గ్రామసభలో గ్రామ పంచాయతీ నిధులు వినియోగం, వ్యయవిక్రయాలపై చర్చ చేశారు. 24 గంటల కరెంటుతో రైతులు తీవ్ర ఇబ్బందులు మోటార్లు కాలిపోవడం, భూగర్భజలాలు తగ్గిపోతాయని చిన్నకారు రైతులకు ఇబ్బంది చేశారే నిర్ణయాలు వద్దని సభ తీర్మానాలు చేసింది. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు అస్లాం, శంకర్, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరణ



బీబీపేట, జనవరి 2 మనంన్యూస్: బీబీపేట్ మండలంలోనిప్రాధమిక వ్యవసాయసహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పిఎసిఎస్ అధ్యక్షుడు పరికి ప్రేమ్‌కుమార్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పరికి ప్రేమ్‌కుమార్, డైరెక్టర్లు హన్మంత్ రెడ్డి, వెంకట్‌గౌడ్, సూతరి రమేష్, బాలరాజయ్య, కాసర్ల బాల్‌రాజు, ఎంబరి గంగాధర్, విజయ, వెంకటరామారెడ్డి, మమత, రాజయ్య, క్లార్క్ బాల్‌రాజు, సేల్స్‌మెన్ వెంకట్‌రాంరెడ్డి, సిఇవో నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల దరఖాస్తు ఫారాలను కళాశాలలు సమర్పించాలి

కామారెడ్డి ప్రతినిధి, జనవరి 2 మనంన్యూస్: కామారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఎయిడెడ్, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ, పిజి, బిఇడి కళాశాలల ప్రధానాచార్యులు 201415, 201516 మరియు 201617 సంబంధించిన బిసి మరియు ఇబిసి విద్యార్థుల దరఖాస్తు ఫారాలను కళాశాలలు ఇంకా పూర్తి స్థాయిలో సమర్పించలేదన్నారు. కావున అన్ని కళాశాలల ప్రధానాచార్యులు వారి కళాశాలలకు సంబంధించి ఇంకా సమర్పించని దరఖాస్తులన్నింటిని వెంటనే జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం కామారెడ్డిలోజనవరి 7వ తేదీ సాయంత్రం 5గంటల వరకు సమర్పించాలని కోరారు. తదుపరి వచ్చిన దరఖాస్తులను స్వీకరించబడవన్నారు. ఇట్టి విషయంలో విద్యార్థులకు జరుగు అసౌకర్యాలకు కళాశాల యాజమాన్యామే పూర్తి బాధ్యత వహించాలన్నారు. 201617 సంవత్సరమునకు బిసి మరియు ఇబిసి విద్యార్థులకు నేటి వరకు మంజూరు చేసిన ఫీజు రియంబర్స్‌మెంట్‌కు సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికెట్‌ను ఈకార్యాలయంలో జనవరి 7వ తేదీసాయంత్రం 5గంటల వరకు సమర్పించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఒక ప్రకటనలో కోరారు.

రేపు లూయీ బ్రెయిల్ 209వ జన్మదిన వేడుకలు

కామారెడ్డి ప్రతినిధి, జనవరి 02, మనం న్యూస్ : ఈ నెల 4న లూయీ బ్రెయిల్ 209 జన్మదిన వేడుకలను కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని జనహిత సమావేశ హాల్‌లో ఉదయం 11 గంటలకు జరుపబడునని జిల్లా సంక్షేమ అధికారి యం.రాధమ్మ తెలిపారు. కావున జిల్లాలోని అంధులు అందరు ఇట్టి జన్మదిన వేడుకలకు తప్పక హాజరు కావాలని ఆమె తెలిపారు.

పోస్టాఫీస్‌కు పింఛన్ డబ్బులు రాక లబ్ధిదారుల ఆందోళన

భీమ్‌గల్, జనవరి 2 మనంన్యూస్: మండల కేంద్రంలోని పోస్టాఫీస్‌కు వృద్దులు, వికలాంగులు, వితంతువులు, బీడీకార్మికులు, ఇతర పింఛన్ డబ్బులు రాకపోవడంతో లబ్ధిదారులు రోజు రోజుకు ఆందోళన చెందుతున్నారు. అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొంది. ఇకనైనా పోస్టాఫీస్ అధికారులు పింఛన్ డబ్బులు వచ్చేలా చర్యలు చేపట్టాలని పింఛన్‌దారులకు సకాలంలో పింఛన్ అందించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. భీమ్‌గల్ మండల కేంద్రంలోని కొత్తబస్టాండ్ ఏరియాలో ఉన్న పోస్టాఫీస్ వద్ద పింఛన్ డబ్బులు పంపిణీని హెడ్ పోస్టాఫీస్‌కు మార్చడంతో పింఛన్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భీమ్‌గల్ పట్టణంలో ఒకే పోస్టాఫీస్‌లో అన్ని రకాల పింఛన్‌లు పంపిణీ చేయడంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇకనైనా భీమ్‌గల్ మండల కేంద్రంలో సుమారు మూడు, నాలుగు ఏరియాలో పింఛన్ డబ్బులు పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. పోస్టాపీస్ అఫీసర్ భూమన్నను మనం విలేకరి వివరణ కోరగా మండలంలోని అన్ని గ్రామాల పింఛన్ లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని, డబ్బులు పోస్టాఫీస్‌కు రాక పోవడంతో డబ్బులు పంచడంలేదన్నారు. డబ్బులు పోస్టాఫీస్‌కు రాగానే లబ్ధిదారులకు ఇబ్బంది కలుగకుండా పింఛన్‌లు పంపిణీ చేస్తామన్నారు.

ఇళ్లు కాలిపోయి నష్టపోయిన కుటుంబాన్ని పరామర్శించిన సునీల్‌రెడ్డి



బాధితులను పరామర్శిస్తున్న సునీల్‌రెడ్డి


మోర్తాడ్, జనవరి 2 మనంన్యూస్ : మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన కాసర్ల ప్రసాద్, కాసర్ల అశోక్; కాసర్ల హన్మంత్‌రావు ఇండ్లు ప్రమాదవశాత్తు కాలిపోయాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న తెరాస రాష్ట్ర నాయకులు ముత్యాల సునీల్‌రెడ్డి వారి కుటుంబాలను మంగళవారం పరామర్శించారు.

ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని, వారి కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. సునీల్‌రెడ్డి వెంట వై.ప్రకాష్, సంగెం అనిల్; సుదం, భూమేష్, నవీద్, సునీల్ యువసేన నాయకులు ఉన్నారు.

రేపు భీమ్‌గల్‌లో గ్రామ సభ

భీమ్‌గల్, జనవరి 2 మనంన్యూస్ : భీమ్‌గల్ పట్టణంలోని గ్రామపంచాయతీలో ఈనెల 4వ తేదీన గ్రామసభ గ్రామసర్పంచ్ గుగులోత్ రవినాయక్ అధ్యక్షతన సభ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కార్యదర్శి బి.నర్సయ్య ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ప్రజలు ఈ గ్రామ సభలతో ఏమైన సమస్యలు తెలపాలన్నారు.

ప్రాణాంతకంగా మారిన విద్యుత్ స్థంభం



బీబీపేట్, జనవరి 02, మనం న్యూస్ : బీబీపేట్ మండలం రవానాకి నాలుగు జిల్లాల సరిహద్దు అయిన బీబీపేట్‌లోని బస్టాండ్ ఆవరణలో గల మూడు రోడ్ల కూడలి వద్ద వీధి దీపాల వద్ద మెయిన్ రోడ్డులో ప్రాణపాయంగా మారిన ఇనుప కరెంట్ స్థంభం వంగి ఉండడం వల్ల ఎప్పుడు ఏమవుతుందో దిక్కుతోచని స్థితిలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. బిటిఎస్ నుండి బీబీపేట్ వరకు అయిన రెండంచేలా రోడ్డు నిర్మాణం జరిగిన ఆ యొక్క కరెంట్ స్థంభాన్ని తొలగించలేరు. దాని వలన వాహనాల రాకపోకలకు ఇబ్బంది. అంతే కాకుండా వర్ష కాలంలో గాని ఈదురు గాలులు వచ్చినప్పుడు గాని మరింత అపాయకంగా మారి ప్రజలు అవసరాల కోసం ఆ ప్రదేశానికి వెళ్లిన వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్తారు. ఇబ్బందిగా మారిన ఈ స్థంభాన్ని ప్రభుత్వం, విద్యుత్ అధికారులు, రోడ్డు కాంట్రాక్టర్లు పట్టించుకోకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం రోడ్డు పనులు వలన రోడ్డకి వచ్చినది అందువలన ముందటికంటే ఇప్పుడు వచ్చిపోయే వాహనాలకు ఇబ్బందిగా మారిన ఈ స్థంభం ఎప్పుడు ఏమవుతుందోనని తెలియని పరిస్థితి ఉన్న ఈ కరెంట్ స్థంభాన్ని త్వరగా తొలగించాలని, లేదంటే ఆ కరెంట్ స్థంభం నుండి నిత్యం చాలా మంది పిల్లలు పక్కనే ఉన్నటువంటి పాఠశాలకు చదువుకోవడానికి వెళ్తుంటారు. కాబట్టి ఈ యొక్క విద్యుత్ స్థంభాన్ని త్వరగా తొలగించాలని స్థానికులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న ఏఎస్సై

బీబీపేట్, జనవరి 02, మనం న్యూస్ : బీబీపేట్ మండలంలోని మంగళవారం రోజు బీబీపేట్, యాడవారం, జనగామ, గ్రామాల సరిహద్దు అయిన బీబీపేట్ పెద్దమ్మ ఆలయం వెనుకల వాహనాలను ఏఎస్సై లింబాద్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 వాహనాలను తనిఖీ చేశామని, వాహనాలు నడిపే వారికి లైసెన్సులు గాని వాహనాల పేపర్లు గాని ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారికి హెల్మెట్ లేనివారికి జరిమానా విధిస్తామని తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సునీల్‌రెడ్డి

మోర్తాడ్, జనవరి 2 మనం న్యూస్: మోర్తాడ్ మండలం పాలెం గ్రామానికి చెందిన బోడ పోశన్న ఇటీవల అనారోగ్యంతో మరణిం చారు. ఈ విషయం తెలుసుకున్న తెరాస రాష్ట్ర నాయకులు ముత్యాల సునీల్‌రెడ్డి మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అతని కొడుకు పెద్ద పోశన్నకు ధైర్యం చెప్పారు. సునీల్‌రెడ్డి వెంట సంగం అనిల్, ఏలాల ప్రకాష్, సుదం, భూమేష్, నవీద్, తదితరులు ఉన్నారు.



బాధిత కుటుంబాన్నిపరామర్శిస్తున్న సునీల్‌రెడ్డి

యాడవారం గ్రామంలో గ్రామ సభ



గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

బీబీపేట్, జనవరి 2, మనం న్యూస్ : బీబీపేట్ మండలంలోని యడవారం గ్రామంలో మంగళ వారం నాడు గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని మురికి కాలువలు, త్రాగునీరు, కొంత వరకు సిసి రోడ్డు సమస్యలు తీర్చామని, ముందు ముందు ఉన్న సమస్యలను తీర్చిదిద్దుదామని, యాడవారం గ్రామాన్ని అభివృద్ధి పాతకంలో ముందుచుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటి, ఎంపిటీసీ రాజయ్య, వార్డు మెంబర్లు, ముద్ద స్వామి, బాపురెడ్డి, అనురాధ, చంద్రకళ, రాము శర్మ, రజిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వరి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

బోధన్ రూరల్, జనవరి 02, మనం న్యూస్ : బోధన్ మండలం రాంపూర్ గ్రామంలో వరి పంటను వ్యవసాయ విస్తీర్ణ అధికారి కె.సాయిలు మంగళవారం పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన రైతులకు పలు సూచనలు ఇచ్చారు.

అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ వరిలో ఆకు చుట్టు పురుగు ఉధృతి వుందని వీటి నివారణకు ఫ్లూబెండిమిడ్ 20 డబ్ల్యుజి అనే మందును ఎకరానికి 80 గ్రాములు వాడి నివారించవచ్చును, అదే విధంగా జింక్ లోపం నివారణకు లీటర్ నీటికి 2 గ్రాములు స్ప్రే చేయాలని ఆయన తెలిపారు. ఆయన వెంట ఏఈఓ సాయిలు, కోఆర్డినేటర్ సురేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 3)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఇష్టమైన ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. కొత్త ఉద్యోగానికి ప్రయత్నిస్తున్నవారు ఆ ప్రయత్నంలో సఫలం కావచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదిరే సూచనలున్నాయి. ఉద్యోగంలో ఒత్తిడి పెరుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

స్థాన చలనం సూచనలున్నాయి. ఉద్యోగంలో పని ఒత్తిడి పెరుగుతుంది. చేపట్టిన ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది. వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయి కానీ, ఇంట్లో మనశ్శాంతి తక్కువవుతుంది. ఆరోగ్యం జాగ్రత్త.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఆదాయ పరిస్థితులు క్రమంగా మెరుగుపడతాయి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఆరోగ్యం విషయంలోనే జాగ్రత్తగా ఉండాలి. ఇష్టం లేని ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఉద్యోగంలో పై అధికారుల మెప్పు పొందుతారు. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు. పెళ్లికి, ప్రేమ వ్యవహారాలకు ఇది సమయం కాదు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

అధికారులు మీ శక్తి సామర్థ్యాలను గుర్తిస్తారు. ఫలితంగా అదనపు బాధ్యతలు మీద పడతాయి. కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతారు. ఇల్లు కొనేందుకు ప్లాన్ వేస్తారు. బదిలీ సూచనలున్నాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. అటు ఉద్యోగంలోనూ, ఇటు ఇంట్లోనూ చికాకులు ఎదురవుతాయి. దూర ప్రయాణ సూచనలున్నాయి. పెళ్లికి ఇది సమయం.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం బాగానే ఉంటుంది. అయినా అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల మీద ఎక్కువగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఉద్యోగం మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. తిప్పట ఎక్కువగా ఉంటుంది.

కుంభం (ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

చేయాల్సిన పనులన్నీ సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ గానీ, ఇంక్రిమెంట్‌గానీ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

శుభ కార్యాలు తలపెడతారు. వ్యాపార రంగంలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. దూర ప్రయాణాలు సంభవం. ప్రేమ వ్యవహారాల్లో ఆచితూచి అడుగువేయాలి.

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలు

బోధన్, జనవరి 02, మనం న్యూస్ : బోధన్ పట్టణంలోని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 2వ తేది నుండి 5వ తేదివరకు ఎంఆర్‌పిఎస్ ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ జాతీయ కార్యదర్శి మానికోళ్ళ గంగాధర్, జిల్లా అధికార ప్రతినిధి బల్లా సురేష్ అన్నారు. మంగళవారం రోజున బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈ దీక్షలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె.సి.ఆర్ ప్రభుత్వం వర్గీకరణకు అనుకూలమని ప్రకటనల్లో చిత్తశుద్ది వుంటే ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలు ఈ నెల 5వ తేది వరకు నడుస్తాయి. కెసిఆర్ మాదిగల పట్ల ప్రేమ వుంటే పార్లమెంట్ సమావేశాలు ముగిసేలోపు కెసిఆర్ నాయకత్వంలో అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, లేని యెడల టిఆర్ఎస్ ఎం.పిల ద్వారా పార్లమెంట్‌లో ఎస్ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఒత్తిడి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల కన్వీనర్ గంగాధర్, జిల్లా నాయకులు అడ్డాకుల తిమ్మప్ప, శంకర్, గంగన్ నర్సింగ్, నర్సింగ్‌రావు, సాయిలు, లక్ష్మణ్, నీల పోశెట్టి, గంగాధర్, సాయిలు, రాజు తదితరులు ఉన్నారు.



దీక్షలు నిర్వహిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

శిథిలావస్థకు చేరిన ప్రయాణ ప్రాంగణాలు

– పనిచేయని మరుగుదోడ్లు

వర్ని, మనంన్యూస్ : శిథిలావస్థకు చేరిన రుద్రూర్ , వర్ని ప్రయాణా ప్రాంగణాలు ప్రతి రోజు కొన్ని వేల మంది ప్రయాణికులు ఈ ప్రయాణా ప్రాంగణం ద్వారా ప్రయాణిస్తుంటారు. ఇక్కడి నుండి కర్ణాటక, మహారాష్ట్ర ఆంధ్ర, హైదరాబాద్, మెదక్, బోధన్, నిజామాబాద్ , బాన్సువాడ, సంగారెడ్డి తదితర దూర ప్రాంతాలకు ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. ఇక్కడి మరుగుదోడ్లు పనిచేయక మూలాన పడ్డాయి. ముఖ్యంగా మహిళా ప్రయాణిస్తుంటారు. మరియు స్కూల్, కాలేజిలకు వెల్లే మహిళ విద్యార్థినులు చాలా ఇబ్బందులకు గురిఅవుతున్నారు. రాత్రి సమయంలో విద్యుత్ దీపాలులేక అసాంఘీక కార్యలాపాలకు అడ్డాగా మారింది. రాత్రి సమయాల్లో బస్సులు ప్రాంగణంలోకి రావడం లేదు. ప్రయాణా ప్రాంగణం చుట్టు కల్లు దుకాణాలు వెలసాయి. ఇక్కడి ప్రయాణా గుండానే ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తుంటారు. ఎన్నిసార్లు అధికారులను విన్నవించిన ప్రతి ఫలం లేదని మండలాల్లోని ప్రజలు అంటున్నారు.

ఇక్కడ షాపుల నుండి అద్దె రూపేనా ఆర్‌టిసికి నెల నెల డబ్బులు వస్తున్నాయి. కాని ప్రయాణి ప్రాంగణానికి ఖర్చు చేయడం లేదని ప్రజలు అంటున్నారు. వర్ని ప్రయాణా ప్రాంగణం లారీలకు అడ్డాగా మారిందని ఎవరు పట్టించుకోవడం లేదని పలువరు విమర్శిస్తున్నారు.

ముఖ్యమంగా మంచినీటి సౌకర్యం కూడా లేదని దూర ప్రాంతాల ప్రయాణికులు అంటున్నారు. ఇప్పటికైన ఆర్‌టిసి అధికారులు స్పందించి తగుచర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మహిళ హత్య

నిజామాబాద్ క్రైం (బోధన్), జనవరి 02, మనం న్యూస్ : బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ ప్రాంతంలో భార్యను భర్త హత్య చేసిన సంఘటన వెలుగు చూసింది. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి మృతురాలు చిల్లిగింజ లక్ష్మీ (45) సంవత్సరాలు మృతి చెందినట్లు భర్త రాములు, బందువులు నవిపేట్ మండలం నందిగావ్ గ్రామంలోని బందువులకు సమాచారం తెలిపారు. బందువులు మంగళవారం ఉదయం మృతురాలు ఇంటికి చెరుకోని మృతిరాలును చూడగా తల పగిలి ఒంటినిండ గాయాలు అవడంతో బందువులు బోధన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా సి.ఐ వెంకటేశ్వరులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా మృతురాలును హత్యకు గురైౖ నట్లుగా నిర్ధారించి భర్త రాములును అదుపులోకి తీసుకోని విచారించగా తానే చంపినట్లుగా పోలీ సులకు తెలిపినట్లు సి.ఐ తెలిపారు.లక్ష్మీ బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.



హత్యకు గురైన మహిళ

అనాథ పిల్లలకు సేవలందించాలి

బోధన్ టౌన్, జనవరి 02 మనం న్యూస్ : బోధన్ పట్టణంలోని 16వ వార్డులో లక్ష్మీనగర్ కాలనిలో మంగళవారం రోజున అమ్మనాన్న సేవ ట్రస్ట్ అనాధ పిల్లలకు అక్కినేని యువజన సంఘం అధ్యక్షుడు గంగాప్రసాద్ అప్పా ట్రస్ట్ వ్యవస్థాపకులను పుష్పమాల వేసి సన్మానించారు. అనంతరం నిరుపేద అనాధ పిల్లలకు ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు తల్లిదండ్రి ప్రేమ అందించడం ఎంతో హర్షనీయమని అన్నారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన వెంట అజయ్‌కుమార్అప్పా తదితరులు ఉన్నారు.

జలాల్‌పూర్ హన్మాన్ ఆవుకు అంత్యక్రియలు

వర్ని, జనవరి 01, మనం న్యూస్ : వర్ని మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో మంగళవారం హన్మాన్ మందిరమునకు చెందిన ఆవు మృతి చెందింది. గ్రామస్థులు అందరు కలిసి ఆవుకు అంత్యక్రియలు జరిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

వర్ని, జనవరి 02, మనం న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో మంగళవారం పీఆర్‌టియు క్యాలెండర్‌ను మండల విద్యాధికారిణి శాంతకుమారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మనాన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



దుప్పట్లను పంపిణీ చేస్తున్న ట్రస్టు సభ్యులు

బోధన్ టౌన్, జనవరి 02, మనం న్యూస్ : బోధన్ పట్టణంలోని అమ్మనాన్న ట్రస్ట్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజున ఆధ్వర్యంలో నిరుపేదలకు, అనాధ పిల్లలకు బోధన్ ఏసిపి రఘు చేతుల మీదుగా దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలను, అనాధ పిల్లలను గుర్తించి ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడం ఎంతో హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గంగాధర్, టౌన్ సి.ఐ వెంకటేశ్వరులు, ఎస్.ఐ ప్రభాకర్, పంపకవిలు, బలరామ్‌రాజు, అమ్మనాన్న వ్యవస్థాపకులు వాసు బాబులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

భజరంగ్ దళ్ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బహుజన విద్యార్థులు

ఎడపల్లి, జనవరి 02, స్వాతంత్ర్యానికి ముందు భారతదేశంలో బ్రిటిష్ పాలన కాలంలో దళితులకు మహార్ సైనికులను మహార్ జాతి ప్రజలను బ్రిటిష్ ప్రభుత్వం సైన్యంలో చేరడాన్ని నిషేదించడంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ర్యాలీ నిర్వహించి బ్రిటిష్ వారితో యుద్ధం ప్రకటించి యుద్ధంలో విరోచిత పోరాటంలో విజయం సాధించడంతో విజయానికి గుర్తుగా దళిత బహుజనలు జనవరి 1వ తేదిన విజయపర్వదినంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. 1818 నుండి 2018 నాటికి 200 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహారాష్ట్రలోని లామా కోరేగాం గ్రామంలో జనవరి 1న 2018న జరిగిన అందుకు నిరసనగా ఎడపల్లి మండల కేంద్రంలో బహుజన విద్యార్థుల ఆధ్వర్యంలో భజరంగ్ దళ్ దిష్టిబొమ్మను దాహనం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు జగ్గరి అనిల్, కాశీగొల్ల అరుణ్, ఉమేష్, లక్ష్మణ్, నాగరాజు, సాయికుమార్, వినిల్, శశివర్ధన్, సంజీవ్, అవినాష్, భాస్కర్, మధు, పవన్‌కళ్యాణ్, సతీష్, విజయ్, గంగాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రేరణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అల్పాహారం



ఆల్పాహారం పంచుతున్న ప్రధానోపాధ్యాయుడు

ఎడపల్లి, జనవరి 02, మనం న్యూస్ః ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు సాయంత్రం జరిగే ప్రత్యేక తరగతులను దృష్టిలో ఉంచుకొని వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన సునిల్ కుమార్ ఆల్పహారాన్ని అందజేశారు. 10వ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం జరిగే ప్రత్యేక తరగతుల నిర్వహణ ద్వారా పరీక్షలలో అధిక మార్కులు తెచ్చుకుని మంచి ర్యాంకులు సంపాదిస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

అక్రమంగా కబ్జా చేసిన ప్రభుత్వ స్థలాన్ని పంచాయతీ స్వాధీనం చేసుకోవాలి



అక్రమంగా కబ్జా చేసిన స్థలం

ఎడపల్లి, జనవరి 02, మనం న్యూస్ః ఎడపల్లి మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామంలో ఉన్న పాత బావిని గత కొన్ని సంవత్సరాలుగా డంపింగ్ కొరకు ఉపయోగిస్తు అట్టి బావి పూర్తి స్థాయిలో నిండిన తర్వాత అదే గ్రామానికి చెందిన మద్ద అబ్బయ్య అనే వ్యక్తి బావి స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి ఇళ్లు నిర్మాణం చేపట్టడాన్ని ఖండిస్తు అదే గ్రామానికి చెందిన కొందరు యువకులు నిరసన తెలిపారు. అబ్బయ్య వద్ద అట్టి స్థలానికి సంబంధించిన ఎలాంటి దృవపత్రాలు లేవు. ఇంటి నిర్మాణానికి అభ్యంతరం తెలుపుతు గ్రామ పంచాయతీలో ఫిర్యాదు చేశామన్నారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలాలలో గ్రామ పంచాయతీ ప్రభుత్వ స్థలం అని బోర్డును ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అధికారులను కోరారు. పంచాయతీకి సంబంధించిన స్థలాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఏలాంటి అనుమతులు, దృవపత్రాలు లేకుండా ఇంటి నిర్మాణ పనుల్లో చేపట్టవద్దని జిల్లా ఇంచార్జి కలెక్టర్‌కు, డిపిఓకు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. మద్దె అబ్బయ్య అనే వ్యక్తి స్థలాన్ని అక్రమించుకొని అక్కడ ఇంటి నిర్మాణం చేపడితే జిపి ఎదుట, మండల కార్యాలయం యందు ఆందోళనలు చేపడతామని అన్నారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి గాని, పాలకులు గాని మద్దె అబ్బయ్యకు ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇస్తే ఉపేక్షించేది లేదని యువకుల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాణిక్యల సత్యగౌడ్, సంతోష్‌గౌడ్, మధుకర్, నాగేష్ గౌడ్, గంగాధర్ గౌడ్, శ్రీనివాస్, నరేంధర్ గౌడ్, స్థానికులు, తదితరులు ఉన్నారు.

గ్రామ సభలు

వర్ని, జనవరి 02, మనం న్యూస్ ః రుద్రూర్, అక్బర్ నగర్‌లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. అభివృద్ధి పనులను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఇందూర్ చంద్రశేఖర్, రామాగౌడ్, పంచాయితి సెక్రటరి అబ్బాగౌడ్, ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్‌లు అధికారులు తదితరలు పాల్గొన్నారు.

సామాజిక అభివృద్ధికి కృషి చేయాలి టి-మాస్ సమావేశం

బోధన్, జనవరి 02, మనం న్యూస్ ః బోధన్ పట్టణంలోని ఉర్దు ఘర్‌లో టి-మాస్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టి-మాస్ జిల్లా నాయకులు ఎ.రమేష్‌బాబు మాట్లాడుతూ సామాజిక న్యాయం , సమగ్ర అభివృద్ది దీని లక్ష్యం అన్నారు. దీనిలో అన్ని కుల సంఘాలు, సామాజిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అందరు దీనిలో ఉండవచ్చని అన్నారు. మూడున్నర సంవత్సరాలు గడిచిన ప్రభుత్వ హామిలు నీటి మాటలుగానె మిగిలినవని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామిల కొరకు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి, జె.శంకర్‌గౌడ్, ఎస్.కె. మీరా, ఆడెపు గంగాధర్,రాణి, సంజీవ్, ఎం.గంగారాం, సనా పటేల్, రాజేష్ , మొయిన్, అనిష్ , భూమయ్యప్పా, శంకర్ గౌడ్‌తో నాగారాజు కమిటి ఎన్నుకున్నారు. దీనికి కన్వీనర్‌గా ఎస్. కుమార స్వామిని ఎన్నుకోవడం జరిగింది.

పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

ఎడపల్లి, జనవరి 02, మనం న్యూస్ః ఎడపల్లి మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహాశీల్దార్ లత, మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడపల్లి పిఆర్‌టియు అధ్యక్ష కార్యదర్శులు ఎం.సుదర్శన్, పి.అబ్బయ్య, మండల కార్యవర్గ సభ్యులు గంగాకిషన్, అశోక్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.గోవర్ధన్ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పిఆర్‌టియు నాయకులు

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

-ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు చంద్రయ్య

బోధన్ టౌన్, జనవరి 02, మనం న్యూస్ ః జనవరి 3న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేయనున్నామని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు డప్పుల చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. డప్పుకు- చెప్పుకు 2వేల రూపాయిలు ఫించన్ అమలు చేయాలని మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంటు సమావేశాల్లోనే అమలు చేయాలని కావున 3న నిర్వహించే ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

నూతన కమిటి ఎన్నిక...

ఎంఆర్‌పిఎస్ నూతన కమిటి ఎన్నుకున్నట్లు ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు డప్పుల చంద్రయ్య తెలపారు. అధ్యక్షులుగా కల్దుర్కి సోన్నాయి చాందయ్య, ఉపాధ్యక్షులుగా బర్ధిపూర్ గానెచిన్న అబ్బయ్య, కార్యదర్శిగా నర్సపూర్ కొత్తపల్లి గోపాల్, సంయుక్త కార్యదర్శి పెంటకలాన్ గుర్రం బల్లయ్య, ప్రచార కార్యదర్శిగా హున్సా మరిగే సిద్దియ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

మతి స్థిమితం లేని వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

నిజామాబాద్ క్రైం, జనవరి 02, మనం న్యూస్ ః నిజామాబాద్ పట్టణంలోని గౌతం నగర్ బైపాస్ రోడ్డు ప్రాంతంలో సోమవారం రాత్రి మతిస్థిమితం లేని వ్యక్తి పడి ఉన్నట్లు స్థానికులు 3 టౌన్ పోలీస్‌లకు తెలప డంతో ఇట్టి విషయం పై ఎస్.ఐ కృష్ణ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా ఆ వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు తాలుకా బందువులు ఎవరై న ఉంటే 3టౌన్ పోలీసులను సంప్రదించాలని ఆయన తెలిపారు.

కెసిఆర్ ఎన్నికలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న బి.మల్లేష్

బోధన్ టౌన్, జనవరి 02, మనం న్యూస్ ః తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని మంగళవారం రోజున ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి బి.మల్లేష్ పట్టణంలోని తట్టికోట్ ప్రాంతంలో బీడీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులందరికి డబుల్ బెడ్‌రూం నిర్మించి ఇవ్వాలని, సొంత స్థలం ఉన్న వారికి ఇళ్ళు కట్టుకోవడానికి 10 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీడి కార్మికులు , కాలనివాసులు ఉన్నారు.

శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో భక్తుల పూజలు



విశేష అలంకరణలో స్వామివారు

కామారెడ్డికల్చరల్, జనవరి 2 మనంన్యూస్: కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కొత్త సంవత్సర సందర్భంగా స్వామి వారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం, దేవాలయం సందడిగా మారింది. ఉదయం నుంచి చుట్టూపక్కల గ్రామాల నుంచి కుటుంబ సమేతంగా విచ్చేసి కొబ్బరికాయ కొట్టి అర్చన,



స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

హారతులు తమ కుటుంబ సభ్యుల పేర్ల పై జరిపించుకొని సత్యనారాయణ వ్రతాలు జరిపి లక్ష్మీ నర్సింహస్వామి గోవిందా.. గోవిందా అంటూ తీర్థప్రసాదము స్వీకరించి కొత్త యేడాది అంతా మంచి జరగాలని మొక్కి ఆనందముతో వెళ్ళారు. భక్తులందరికి అన్ని వసతులు కల్పించినట్లు చైర్మన్ ఎం. రాంరెడ్డి మరియు ధర్మకర్తలు ఈవో బి. ప్రభు తెలిపారు.ఈకార్యక్రమంలో అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

కేసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు

ఎడపల్లి, జనవరి 02, మనం న్యూస్: బంగారు తెలంగాణలో భాగంగా రైతులకు నూతన సంవత్సరం కానుకగా 24 గంటలు ఉచిత విద్యుత్‌ను రైతులకు అందించడం ఎంతో హర్షనీయమని ఎడపల్లి సర్పంచ్ శంకర్ నాయుడు అన్నారు. మంగళవారం రోజున ఎడపల్లి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని గతంలో కూడా ఏ ప్రభుత్వం నిరంతర విద్యుత్‌ను అందించలేదని కాని ఇప్పుడు టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నిరంతరంగా 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా అందించడం దేశానికే ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు అందిస్తున్నారని అందులో భాగంగా ఒంటరి మహిళలకు 35 కిలోల బియ్యం,వృద్దులకు, దివ్యాంగులకు ఫించన్, ఇస్తున్నారని అందులో భాగంగానే మిషన్ భగీరథ ద్వారా తెలంగాణ ప్రభుత్వాలు చేయలేని అనేక సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కేసిఆర్‌దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు శేఖర్ రాజు, శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు, గణపతి రెడ్డి, రాజారెడ్డి, ఎర్ర అబ్బయ్య, సత్యనారాయణ గౌడ్, జెల్లి నాగభూషణం, నాగేంధర్ రెడ్డి, సత్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంత (మార్కెట్)లోకి మురికి నీరు

- ఇబ్బంది పడుతున్న చిరు వ్యాపారులు, ప్రజలు

ఎడపల్లి, జనవరి 02, మనం న్యూస్: ఎడపల్లి మండల కేంద్రంలో ప్రతి మంగళవారం మార్కెట్ సంత నిర్వహణ జరుగుతుంది. ఇట్టి సంతకు మండలంలోని అనేక గ్రామాల నుండి ప్రజలు సంతకు వచ్చి నిత్యవసర సరుకులు కొనుగోలు చేస్తారు. ఈ సంవత్సరంలో ఈ సంతకు 2 లక్షల 30 వేల రూపాయలకు వేలం జరిగింది. సంత పక్కనే గల నయాబాదిలో గల మురికి కాలువల ద్వారా వెళ్లవలసిన నీరు గ్రామ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వలన సంతలోకి ప్రవహిస్తుంది. దీని వలన సంతకు వచ్చే ప్రజలకు వ్యాపారం చేసుకునే



సంతలోకి వస్తున్న మురికి నీరు

చిరు వ్యాపారులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సంతలో మురికి నీరు రాకుండా డ్రైనీజిలు నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నష్టాల్లో కూరుకుపోతున్న బోధన్ ఆర్టీసి



బోధన్ బస్టాండ్

- 78 ఆర్టీసి బస్సులు
- 41ప్రైవేట్ బస్సులు
- కార్మికులు 510

నిజామాబాద్ క్రైం,(బోధన్), జనవరి 2 మనం న్యూస్ : బోధన్ ఆర్టీసి ఏర్పడి 33 సంవత్సరాలు. 1985లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగల్ రావు చేతుల మీదుగా ప్రారంభించబడింది. ఇప్పటి వరకు 33 సంవత్సరాలు చరిత్ర కల్గిన బోధన్ అర్టీసి ఇప్పుడు నష్టాలలో కొనసాగుతుంది. ఇట్టి విషయంపై డిపో మేనేజర్ భవభూతిని వివరణ కోరగా బోధన్ డిపోలో ప్రభుత్వ బస్సులు 78 ఉన్నాయని, ప్రైవేట్ బస్సులు 41 ఉన్నాయని ఇవి మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ పలు రాష్ట్రాలకు వెళ్తాయని ఈ డిపోలే బస్సుల కొరత ఉందని అందులో భాగంగానే పలు ప్రాంతాలకు బస్సులు తరలించలేక పోతున్నామని అన్నారు. రోజుకు డిపోకు ఆదాయం సుమారు 10 నుండి 13 లక్షల వరకు వస్తుందని తెలిపారు. ప్రతి రోజు బోధన్ డిపో నుండి ఆంధ్రకు 5 సూపర్ డిలక్స్‌లు, 1 డిలక్స్ బస్సు ప్రతి రోజు బోధన్ నుండి రాజీవ్‌గాంధీ ఏర్‌పోర్టుకు నడుస్తుంది. ప్రతి రోజు బోధన్ నుండి నిజామాబాద్‌కు 16 దానిలో 8 ఆర్టీసి, 8 ప్రైవేట్ బస్సులు, కొన్ని ఆర్టీసి బస్సులకు ప్రైవేట్ బస్సులకు కూడా సైడు అందాలు లేక చలికాలంలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రైవేట్ బస్సులు డబ్బాలో రాళ్ళు వేసినట్లు గల గల శబ్దాలు వస్తుంటాయి. 2017 మార్చి వరకు కిలో మీటర్‌కు 33 రూపాయిలు 52 పైసలు ఖర్చు వస్తుంది, కిలో మిటర్‌కు వచ్చె లాభం 28 రూపాయిల 59 పైసలు, 4 రూపాయిల 93 పైసలు నష్టాలు వస్తుందని ఆయన తెలిపారు. ఒక రోజుకి బోధన్ డిపో 2 లక్షల 21వేయి రూపాయిలు నష్టాలలో కొనసాగుతుందని, బస్సులు మాత్రం రోజుకు 45వేల కిలో మీట్లరు ప్రయాణిస్తున్నాయని ఆయన తెలిపారు.



డి.ఎం.భవభూతి

డిపోను పరిశీలించిన డి.ఎం.భవభూతి

గత కొన్ని నెలల క్రితం బోధన్ డిపోను, మరియు బాన్సువాడ డిపోను డిఎం భవ భూతి పరిశీలించారు. బోధన్, బాన్సువాడ డిపోలు నష్టాలలో కొనసాగుతున్నాయని ఇట్టి విషయంపై స్థాయి అధికారులు కూడా పర్యవేక్షణ జరిగింది. ఇప్పటికైన బోధన్ డిపోకు బస్సులు సౌకర్యం ఏర్పాటు చేస్తే నష్టాలలోనుండి బయటకు వ చ్చే అవకాశం ఉంటుంది.

బస్టాండ్ సౌకర్యాలు లేక ప్రజలకు ఇబ్బందులు...

బోధన్ బస్టాండ్ వ్యక్తిగత మరుగుదొడ్లు



శిధిలావస్థలోమూత్రాశాలలు

సరిగా లేక ప్రయాణికులు, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. బస్టాండ్ ప్రాంతంలో నిత్యం ప్రతి రోజు వేల సంఖ్యలో ప్రయాణిలకు ఈ ప్రాంతంలో నుండి మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక పలు ప్రాంతాలకు వెళ్తుంటారు. కాని ప్రయాణికులకు ఎలాంటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. బస్టాండ్ ప్రాంతంలో బస్సుల కోసం గంటల తరపడి నిలు చున్న బస్సుల సమయంపై విచారణ కేంద్రంలో ఎలాంటి సమాచారం ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు, విద్యార్థులు అవేధన వ్యక్తం చేస్తున్నారు.

అందులో భాగంగా విద్యార్థులకు కళాశాలకు, పాఠశాలకు బస్సులు సరైన సమయానికి రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇట్టి విషయంపై గత కొన్ని రోజుల క్రితం సాలురా ప్రధాన రహదారిపై ధర్నాలు చేసిన సంఘటనలు తెలిసిందే. ఇప్పటికైన సంబందిత అధికారులు ప్రయాణికులకు, విద్యార్థులకు బస్సుల లేక ఇబ్బందులు పడుతున్నారని ఇట్టి విషయంపై బోధన్ డిపోకు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

బోధన్ డిపోకు వచ్చిన ఇంద్ర బస్సు ఎక్కడా...!

బోధన్ డిపోకు వచ్చిన ఇంద్ర బస్సు నిజామాబాద్ డిపోకు తర లించారు. ఈ బస్సు ఉదయం 8 గంటలకు రాత్రి 8 గంటల సమ యంలో బోధన్ నుండి తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలకు వెళ్తుండేద ని, ఈ బస్సు నష్టాలు వస్తుందని దీనిని నిజామాబాద్ డిపోకు తర లించారు. కాని బోధన్ నుండి నిత్యం పలు ప్రాంతాలకు అయిన హైదరాబాద్, ఆంధ్ర , మహరాష్ట్రకు బస్సులు నడిపితే బోధన్ డిపో కు లాభం వచ్చె అవకాశం ఉన్నది.

కాని ప్రజలకు అందుబాటు లో లేకుండా ఎక్కడ జాప్యం జరుగుతుందో ప్రజలకు అంతుపట్ట కుం డా ఉందని. కాని బస్సుల సౌకర్యం లేక బోధన్ నుండి ప్రయా ణించే ప్రజలకు, విద్యార్థులు మాత్రం ఇబ్బందులకు గురి అవుతున్నారు.

బస్టాండ్‌లోనే ప్రైవేట్ వాహన జోష్...



బస్టాండ్ వెనుక ప్రైవేటు వాహనాలు

బస్టాండ్ ప్రాంగణంలోని నిత్యం ప్రైవేట్ వాహనాల జోష్ మాత్రం రోజు రోజుకు పెరుగుతంది. ఇట్టి విషయంపై ఆర్టీసి డిఎం వివరణ కోరగా బస్టాండ్‌కు ఎలాంటి ప్రహారి గోడలేక పోవడంతో ఆటోలు బస్టాండ్‌లోకి వస్తున్నాయని, ఆలాగే ఆటో స్టాండ్‌కుడా లేక ఆటోలు వారి ఇష్టారాజ్యంగా బస్టాండ్‌లోకి తీసుకువస్తున్నారని ఆయన తెలిపారు.

కాని ప్రయాణికులకు మాత్రం సమయానికి బస్సులు లేక పోవడంతో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నామని ప్రయాణికులు తెలుపుతున్నారు. సమయానికి బస్సులు ఉంటే ఆటోలు ఎందుకు ఎక్కుతామని, మా ప్రాణాలతో మేమె ఎందుకు చెలగాటం ఆడుకుంటామని బస్సులు లేకనే ఆటోలలో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రయాణికులు అవేధన వ్యక్తం చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్...



బస్టాండ్ క్యాంటిన్‌లో డోమాస్టిక్ సిలెండర్

నిబందనల ప్రకారం క్యాంటిన్‌లో కమర్షియల్ గ్యాస్ వాడాల్సి ఉండగా బోధన్ బస్టాండ్ క్యాంటిన్‌లో నిబంధనలకు విరుద్దగా డోమోస్టిక్ గ్యాస్‌ను వాడటంతో నిత్యం ఇళ్లలో వంటలు చేసుకునే గ్యాస్‌పై భారం పడుతుందని, గ్యాస్ రేటు కూడా పెరుగుతుందని మహిళలు అవేధన వ్యక్తం చేస్తున్నారు.

ఈ గ్యాస్ వాడకంపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటే గ్యాస్ రేట్లు పెరగకుండా ఉంటాయని వారు కోరుతున్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



ఆయుత ధర్మ దీక్ష గోడపత్రులను ఆవిష్కరిస్తున్న నాయకులు

మాచారెడ్డి, జనవరి 02, మనం న్యూస్: సిపిఎస్ (కాంట్రిబ్యుటరి పెన్షన్ సిస్టమ్) నూతన పెన్షన్ విధానంను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం సిపిఎస్‌ను (1934 పెన్షన్) రూల్స్‌ను అమలు చేయాలని కోరుతూ టిఎస్‌సిపిఎస్‌ఈయు ఆధ్వర్యంలో సిద్దిపేట్ జిల్లా గజ్వేల్‌లో జనవరి 7న పది వేల మందితో ఒకే రోజు నిరహారదీక్ష చేస్తున్న ఆయుత ధర్మ దీక్ష కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతూ ఈ రోజు వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సిపిఎస్ ఉద్యోగులు అందరు కలిపి ఆయుత ధర్మ దీక్ష గోడపత్రులను ఆవిష్కరించారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి 2004 సెప్టెంబర్‌లో ప్రవేశ పెట్టిన నూతన పెన్షన్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టిఎస్‌సిపిఎస్ ఈయు మండల ప్రధాన కార్యదర్శి ఓరగంటి మోహన్ తెలిపారు. హైదరాబాద్ నిజాం కాలేజ్ గ్రౌండ్‌లో 30 వేల మంది సిపిఎస్ ఉద్యోగులతో శంశంఖారావం, గద్వాల ప్రభంజనం, కామారెడ్డి కథనభేరి, సుమారు 80 వేల వరకు సిపిఎస్, ఓపిఎస్ ఉద్యోగులు ఒక రోజు సాముహిక సెలవు పెట్టి ధర్మ దీక్ష చేపట్టినప్పటికి ప్రభుత్వం స్పందించనందున గజ్వేల్‌లో జనవరి 7 ఆదివారం ఆయుత ధర్మ దీక్ష సిఎం సొంత నియోజకవర్గంలో చేపట్టవలసి వచ్చిందని ఇప్పటికైన ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగుల పట్ల వివక్ష చూపకుండా తక్షణమే సిపిఎస్ ఉద్యోగులకు ఓపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టిఎస్‌సిపిఎస్ టిటిఈ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.అనిల్‌కుమార్ ఎస్‌సిఎస్‌టియుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బదావత్ ప్రవీణ్ నాయక్, టిఎస్‌సిపిఎస్‌ఈయు రాష్ట్ర కమిటి సభ్యులు తగిరంచ నరసింహారెడ్డి, టిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గ్యార బాబయ్య, పిఆర్‌టియు మండల అధ్యక్షులు హన్మండ్లు ఎస్‌సిఎస్‌టివిఎస్ ప్రధాన అధ్యక్ష/లు గుగ్లోత్ గోపాలక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఏక చక్రేశ్వర ఆలయంలో హుండీ లెక్కింపు



హుండి లెక్కింపు చేస్తున్న ఆలయ సిబ్బంది

బోధన్ టౌన్, జనవరి 02, మనం న్యూస్ : బోధన్ పట్టణంలోని ఏక చక్రేశ్వర ఆలయంలో మంగళవారం రోజున హుండి లెక్కింపు ఆలయ కమిటి చైర్మన్ పాలవార్ సాయినాథ్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ 28-8-2017 నుండి 2-1-2018 వరకు 196449 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ లెక్కింపులో ఈవో వేణు, కమల ధర్మకర్తలు, మారుతి మందరి చైర్మన్ గుమ్ముల అశోక్ రెడ్డి ఉన్నారు.

ఉన్నత చదువుల కొరకు సీ.ఎం నిధులు మంజూరు

బోధన్, జనవరి 02, మనం న్యూస్ : బోధన్ మండలం, పట్టణంలోని పలువురుకి ఉన్నత చదువులు అయిన ఎం.ఎస్ చదవడానికి సి.ఎం ఓవర్‌సిస్ నిధుల నుండి విద్యార్థులకు సుశాంత్, సోహెల్ హెమద్, ఎం.డి. ఫీర్‌దోస్ అను విద్యార్థులకు ఎం.ఎస్ ఉన్నత చదువులు చదవడానికి బోధన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును కలిసి పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం వారి దృష్టికి తీసుకువెళ్లగా సి.ఎం ఓవర్‌సిస్ క్రింద రూ.20 లక్షలతో ఒక్కొక్క విద్యార్థికి మంజూరు అయినట్లు బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీ ఒక ప్రకటనలో తెలిపారు.

నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఎకనామిక్స్

1. కిందివాటిలో జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్సెస్)కి సంబంధించిన రాజ్యాంగ సవరణ ఏది?
1) 64 2) 87 3) 96 4) 101
2. జీఎస్టీ విధించి, వసూలు చేసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం లోని ఎన్నో అధికరణ కల్పిస్తోంది?
1) 120 2) 210
3) 246 4) 301
3. ప్రస్తుత జీఎస్టీలోని భాగాలేవి?
1) సీజీఎస్టీ (Central Goods and Services Tax), ఎస్‌జీఎస్టీ (State Goods and Services Tax), యూటీజీఎస్టీ (Union Territory Goods and Services Tax)
2) ఐజీఎస్టీ (Integrated Goods and Services Tax)
3) 1, 2 4) పైవేవీ కావు
4. జీఎస్టీకి సంబంధించిన అంశాలకు అధికార కేంద్రమైన జీఎస్టీ కౌన్సిల్‌కు ఎవరు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు?
1) రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి
2) కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి
3) ప్రధానమంత్రి
4) కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి
5. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయ ప్రక్రియలో అవసరమైన కోరం?
1) సభ్యుల్లో 1/4 వంతు
2) సభ్యుల్లో 1/2
3) మొత్తం సభ్యులు
4) సభ్యుల్లో 10 వంతు
6. ఒక వ్యక్తి వ్యాపార లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలకు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
7. ఈశాన్య రాష్ట్రాలు, ప్రత్యేక తరగతి ఉన్న రాష్ట్రాల్లో ఒక వ్యక్తి ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
8. కాంపోజిట్ డీలర్ ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ?
1) రూ.75 లక్షల వరకు
2) రూ.1 కోటి వరకు
3) రూ.3 వరకు
4) రూ.5 కోట్ల వరకు
9. జీఎస్టీలో భాగంగా వస్తువుల విభజనకు ఉపయోగిస్తున్న విధానం?
1) ఎబీఎన్ కోడ్ 2) ఐఎస్‌బీఎన్ కోడ్
3) ఐపీసీ కోడ్ 4) హెచ్ఎస్ఎన్ కోడ్
10. జీఎస్టీకి దోహదం చేయడానికి ఉపయోగిస్తున్న కంప్యూటర్ ఆధారిత వ్యవస్థ ఏది?
1) జీఎస్టీడీ 2) జీఎస్టీఎం
3) జీఎస్టీటీ 4) జీఎస్టీఎన్
11. జీఎస్టీ చట్టంలోని 171 సెక్షన్‌లో **Anti Profiteering** తో కలిగే ప్రయోజనం?
1) వినియోగదారులపై భారం తగ్గుతుంది
2) విదేశీ వ్యాపారం పెరుగుతుంది
3) కేంద్రపాలిత ప్రాంతాలకు లాభం చేకూరుతుంది
4) పైవన్నీ
12. ఒక వ్యాపారస్తుడు తాను కొనుగోలు చేసిన వివిధ వస్తువులకు ముందుగానే చెల్లించిన పన్ను విలువ తగ్గించి, తాను కొత్తగా తయారుచేసిన వస్తు విలువలకు మాత్రమే పన్ను కట్టడాన్ని ఏమంటారు?
1) రిటర్న్ దాఖలు చేయడం
2) ఇన్‌వాయిస్ రూపొందించడం
3) ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకోవడం
4) పైవేవీకావు
13. జీఎస్టీ విధానంలో కంప్యూటర్ ఆధారిత సహాయం కోసం ప్రభుత్వం 34 కంపెనీలను ఎంపిక చేసింది. వాటిని ఏమని పిలుస్తారు?
1) ఏఏఆర్ (Authority for Advance Rulings)
2) జీఎస్‌పీ (GST Suvidha Provider)
3) ఎస్ఏడీ (Special Additional Duty of customs)
4) పైవేవీకావు
14. జీఎస్టీలో సాధారణ పన్ను రేట్లు ఎన్ని?
1) 2 2) 3 3) 4 4) 5
15. బంగారంపై జీఎస్టీ రేటు ఎంత?
1) 1 శాతం 2) 2 శాతం
3) 3 శాతం 4) 4 శాతం
16. ప్రస్తుత జీఎస్టీ పరిధిలో లేకుండా రాష్ట్రాల పన్ను వ్యవస్థలోనే ఉన్న అంశం ఏది?
1) ఎక్సైజ్ 2) పెట్రోలియం ఉత్పత్తులు
3) ఎలక్ట్రిసిటీ 4) పైవన్నీ
17. జీఎస్టీ అమలు వల్ల ఎదురయ్యే నష్టాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఎన్నేళ్లు సహకారం అందించనుంది?
1) ఐదేళ్లు 2) నాలుగేళ్లు
3) మూడేళ్లు 4) రెండేళ్లు
18. జీఎస్టీ అమల్లో ఎదురయ్యే నష్టాల అంచనాకు ఏ సంవత్సరాన్ని ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకున్నారు?
1) 2014 - 15 2) 2015-16
3) 2016-17 4) 2017-18
19. జీఎస్టీ అమలు కారణంగా రాష్ట్రాలు ఆశించిన ఆదాయం కంటే ఎంత శాతం తగ్గితే దాన్ని కేంద్రం భర్తీ చేస్తుంది?
1) 12 శాతం 2) 13 శాతం
3) 14 శాతం 4) 15 శాతం
20. నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్, నార్కోటిక్స్ (ఎన్ఏసీఈఎన్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) ఫరీదాబాద్ 2) న్యూఢిల్లీ
3) గుర్గావ్ 4) ఆగ్రా
21. కిందివాటిలో జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలేవి?
1) ధరల నియంత్రణ
2) ప్రజలపై చేసే సంక్షేమ వ్యయంలో పెరుగుదల
3) ఎగుమతుల ప్రోత్సాహం 4) పైవన్నీ
22. వనజ ఎన్.శరణ్ ప్రస్తుతం దేనికి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు?
1) సీబీఈసీ (Central Board of Excise and Customs)
2) జీఎస్టీఎన్ (Goods and Service Tax Network)
3) జీఎస్టీ కౌన్సిల్
4) జీఎస్పీ (GST Suvidha Provider)
23. జీఎస్టీ అమలులో భాగంగా ఏర్పాటు చేసిన వినియోగదారుల హెల్ప్‌లైన్ నంబర్ ఏది?
1) 10404 2) 14404
3) 14440 4) 10444
24. జీఎస్టీలో భాగంగా వ్యాపారస్తుల పనితీరును గుర్తించడానికి అమల్లోకి తెచ్చిన కొత్త విధానం?
1) సిబిల్ రేటింగ్ 2) క్రెడిట్ రేటింగ్
3) కంప్లైన్స్ రేటింగ్ 4) ఫార్వర్డ్ ట్రేడింగ్
25. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ సంస్థ ఎక్కడ ఉంది?
1) గుర్గావ్ 2) ఫరీదాబాద్
3) ఆగ్రా 4) న్యూఢిల్లీ
26. జీఎస్టీని నిర్వచించే ఆర్టికల్ ఏది?
1) 126 2) 266
3) 366 (12A) 4) 441 (2B)
27. కిందివాటిలో జీఎస్టీ నుంచి మినహాయింపు పొందినవి ఏవి?
1) సెజ్ వ్యవహారాలు
2) సెక్యూరిటీ/స్టాక్ మార్కెట్
3) 1, 2 4) పైవేవీకావు
28. ఎంతమేరకు వార్షిక ఆర్థిక లావాదేవీలు చేసేవారు తమ ఇన్‌వాయిస్‌ల్లో హెచ్ఎస్ఎన్ కోడ్‌లు ఉపయోగించాల్సిన అవసరం లేదు?
1) రూ.1.5 కోట్ల కంటే తక్కువ
2) రూ.2.5 కోట్ల కంటే తక్కువ
3) రూ.3.5 కోట్ల కంటే తక్కువ
4) రూ.4.5 కోట్ల కంటే తక్కువ
29. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే తక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులు ఎంత శాతం రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉంటారు?
1) 10 శాతం 2) 90 శాతం
3) 80 శాతం 4) 20 శాతం
30. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తుల్లో ఎంత శాతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటారు?
1) 20 శాతం 2) 30 శాతం
3) 40 శాతం 4) 50 శాతం
31. రూ.75 లక్షలకుపైగా వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారస్తులను జీఎస్టీలో ఏమని వ్యవహరిస్తారు?
1) కాంపోజిట్ డీలర్ 2) రెగ్యులర్ డీలర్
3) ప్రాధాన్యతా డీలర్
4) హెచ్ఎస్ఎన్ డీలర్
32. జీఎస్టీలో వ్యాపారస్తుల రిజిస్ట్రేషన్‌లో ఉపయోగించేది?
1) బీఐఎన్ 2) యూఐఎన్
3) యూడీఐ 4) టీపీపీ
33. కొన్ని రకాల ఖరీదైన, అరుదైన లోహాలు, రాళ్లపై ఏర్పాటు చేసిన జీఎస్టీ స్లాట్?
1) 3 శాతం 2) 17 శాతం
3) 18 శాతం 4) 0.25 శాతం
34. వ్యాపారస్తులకు ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో తిరిగి చెల్లించే రిఫండ్‌ల సహాయంతో ఏపీ జీఎస్టీ చట్టం ఏర్పాటు చేసిన నిధి?
1) ఉత్పత్తిదారుల సంక్షేమనిధి
2) వినియోగదారుల సంక్షేమ నిధి
3) గ్రామీణ సంక్షేమ నిధి 4) పైవన్నీ

సమాధానాలు

1) 4; 2) 3; 3) 3; 4) 2; 5) 2; 6) 1; 7) 2; 8) 1; 9) 4; 10) 4; 11) 1; 12) 3; 13) 2; 14) 3; 15) 3; 16) 4; 17) 1; 18) 2; 19) 3; 20) 1; 21) 4; 22) 1; 23) 2; 24) 3; 25) 1; 26) 3; 27) 3; 28) 1; 29) 2; 30) 4; 31) 2; 32) 2; 33) 4; 34) 2.

పర్యావరణం

1. ఐక్యరాజ్యసమితి 'జీవవైవిధ్య దశాబ్దం'గా దేన్ని ప్రకటించింది?
1) 2001-10 2) 2011-20
3) 2021-30 4) 1991 - 2000
2. 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం' ఏ రోజు నిర్వహిస్తారు?
1) ఏప్రిల్ 22 2) మే 22
3) జూన్ 20 4) డిసెంబర్ 21
3. **Convention on Biological Diversity** అంతర్జాతీయ ఒప్పందాన్ని రూపొందించింది?
1) యునెస్కో 2) యూఎన్ఈపీ
3) 1, 2 4) ఏదీకాదు
4. భారత్‌లోని ఏ ప్రాంతంలో లయన్ టెయిల్డ్ మకాక్ అనే కోతి కనిపిస్తుంది?
1) పశ్చిమ కనుమలు
2) ఈశాన్య హిమాలయాలు
3) తూర్పు కనుమలు
4) అండమాన్ నికోబార్ దీవులు
5. **Conservation International** అనే అంతర్జాతీయ పరిరక్షణ సంస్థ ఎక్కడ ఉంది?
1) మెక్సికో 2) నైరోబీ
3) లండన్ 4) వాషింగ్టన్
6. ప్రపంచంలోని 17 మెగా బయో డైవర్సిటీ దేశాల జాబితాలో లేనిది?
1) శ్రీలంక 2) వెనెజువెలా
3) కొలంబియా 4) ఇండోనేసియా
7. భారతదేశంలో ఎన్ని టైగర్ రిజర్వులు ఏర్పాటు చేశారు?
1) 46 2) 48
3) 50 4) 52
8. జీవవైవిధ్య సంరక్షణ కోసం కుదుర్చుకున్న Convention on Biological Diversity (BD) అంతర్జాతీయ ఒప్పందం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 1993 2) 1994
3) 1995 4) 1996
9. నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?
1) చెన్నై 2) బెంగళూరు
3) తిరువనంతపురం 4) గాంగ్‌టక్
10. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (UNEP) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూఢిల్లీ
3) వాషింగ్టన్ 4) నైరోబీ
11. దేశంలో ఆసియా సింహం సంరక్షిత ప్రాంతం ఏది?
1) గిర్ అడవులు
2) వేనాడ్ అభయారణ్యం
3) పెంచ్ జాతీయ పార్కు 4) పైవన్నీ
12. రెండు భిన్న ఆవరణ వ్యవస్థల మధ్య ఉన్న పరివర్తన ప్రాంతాన్ని ఏమంటారు?
1) ఎకోటైప్ 2) ఎకోటోన్
3) సినటైప్ 4) ఇకార్డ్
13. ఆవరణ వ్యవస్థ (**Eco system**) అనే పదాన్ని ప్రతిపాదించినవారు?
1) ఎ.జి.టాన్స్‌లే 2) ఇ.పి.ఓడం
3) ఎర్నెస్ట్ హెకెల్ 4) క్లైమెంట్స్
14. ఆవరణ శాస్త్రాన్ని జీవ సమాజాల విజ్ఞానంగా నిర్వచించింది ఎవరు?
1) క్లైమెంట్స్ 2) క్రెబ్స్
3) హెకెల్ 4) ఓడం
15. ఒక భౌగోళిక ప్రాంతంలోని భిన్న జాతులకు చెందిన జీవుల సముదాయాన్ని ఏమంటారు?
1) జనాభా 2) జీవ మండలం
3) జీవ సమాజం 4) జీవగోళం
16. కింద పేర్కొన్న ఆవరణ వ్యవస్థల్లో అత్యంత బలహీనమైంది ఏది?
1) ఆకురాల్చే అడవి
2) వర్షాధార అడవి
3) గడ్డి నేల
4) టండ్రా
17. దేశంలో సింహాలు ఎక్కువగా కింద పేర్కొన్న ఏ రాష్ట్రంలో కనిపిస్తాయి?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) మధ్యప్రదేశ్ 4) పైవన్నీ

సమాధానాలు

1) 2; 2) 2; 3) 2; 4) 1; 5) 4; 6) 1; 7) 3; 8) 1; 9) 1; 10) 4; 11) 1; 12) 2; 13) 1; 14) 1; 15) 3; 16) 4; 17) 1.

Which country won the South Asian Basketball Association?

1. The Reserve Bank of India has identified which of the following as a Domestic Systemically Important Bank (D-SIB) in September 2017? (This is the third D-SIB after SBI and ICICI Bank)
1) HDFC Bank 2) Axis Bank
3) Oriental Bank of Commerce
4) Punjab National Bank
5) None of these

2. Temple Trees is the official residence of the Prime Minister of which of the following countries?
1) Cambodia 2) Sri Lanka
3) Thailand 4) Myanmar
5) Nepal

3. Union Minister for Women and Child Development Maneka Gandhi inaugurated India's first Centre for Animal Law in which of the following cities in September 2017?
1) Bangalore 2) Jaipur
3) Hyderabad 4) Kochi
5) Chennai

4. Who is the author of the book "A Life of Adventure and Delight"?
1) Amish Tripathi
2) Amitav Ghosh
3) Cyrus Mistry
4) Akhil Sharma
5) Chetan Bhagat

5. Salahuddin Rabbani visited India recently. He is the Minister of Foreign Affairs of which of the following Asian countries?
1) Iran 2) Malaysia
3) Indonesia 4) Pakistan
5) Afghanistan

6. Which of the following countries funds the UNESCO King Sejong Literacy Prize?
1) Singapore 2) Thailand
3) South Korea 4) Japan
5) Philippines

7. Who suggested 10 Noble Commitments for global transformation at the 9th BRICS Summit in September 2017?
1) Xi Jinping 2) Jacob Zuma
3) Vladimir Putin
4) Narendra Modi
5) Michel Temer

8. Where is the famous 16th century Sidi Saiyyed mosque located? (Japan Prime Minister Shinzo Abe visited this historic mosque in September 2017)
1) New Delhi 2) Mumbai
3) Agra 4) Ahmedabad
5) Jaipur

9. Prime Minister Narendra Modi visited the Ananda Temple in Bagan city in September 2017. It is located in which of the following countries?
1) Nepal 2) Sri Lanka
3) Myanmar 4) Bhutan
5) Cambodia



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

జనరల్ అవేర్‌నెస్

10. Liliane Bettencourt, the world's wealthiest woman, passed away on September 21, 2017. She was heiress to L'Oreal, the world's largest cosmetics company based in:
1) Germany 2) France
3) UK 4) USA
5) Italy

11. Which Australian city hosted the Commonwealth Weightlifting Championships in September 2017?
1) Gold Coast 2) Perth
3) Sydney 4) Melbourne
5) Brisbane

12. Who is the author of the book "How India Sees the World-Kautilya to the 21st Century"?
1) Aparna Pande
2) Shyam Saran
3) Shivshankar Menon
4) Harsh V. Pant 5) Prashant Jha

13. Vnesheconombank or VEB is a development bank owned by the government of which of the following countries?
1) Brazil 2) Germany
3) Russia 4) South Africa
5) France

14. Jimmy Morales is facing corruption charges. He is the President of which of the following countries?
1) Mexico 2) Belize
3) Honduras 4) Guatemala
5) El Salvador

15. Sapar Isakov is the Prime Minister of which of the following countries?
1) Kyrgyzstan 2) Armenia
3) Belarus 4) Azerbaijan
5) None of these

16. Which country will host the 2019 edition of the Commonwealth (Youth, Junior and Senior) Weightlifting Championships?
1) England 2) Scotland
3) India 4) South Africa
5) Canada

17. Mark Beaumont set the world record by cycling around the world in just 79 days. He belongs to which of the following countries?
1) USA 2) UK
3) Australia 4) New Zealand
5) None of these

18. Which country won the South Asian Basketball Association (SABA) Under-16 Championship in Kathmandu in September 2017?
1) Nepal 2) Bhutan
3) Bangladesh 4) India
5) Maldives

KEY

1) 1 2) 2 3) 3 4) 4 5) 5
6) 3 7) 4 8) 4 9) 3 10) 2
11) 1 12) 2 13) 3 14) 4 15) 1
16) 3 17) 2 18) 4

How did you break this glass..

ACTIVE AND PASSIVE VOICE

In a sentence where the subject is the doer of the action, the verb is said to be in the active voice. In a sentence where the subject is the sufferer or receiver of the action, the verb is said to be in the passive voice.

Active Voice

Lions attacked the travellers.
Her beauty struck me deeply.

Passive Voice

The travellers were attacked by lions.
I was deeply struck by her beauty.

Rules to remember
(Changing Active into Passive)

» The object of Active voice becomes the subject of Passive voice.
» The verb splits into two ('be' form + v_3 form)
» The tense remains unchanged.
» The subject of active voice becomes the object of passive voice.
» It is added with a preposition 'By'.

Change of pronoun:

Active Voice		Passive Voice
I	→	Me
You	→	You
He	→	Him
She	→	Her
They	→	Them
We	→	Us
It	→	It

కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఇంగ్లీష్

Passive Voice without 'by+object'

If the subject of a sentence in active voice is vague/unclear/understood/unnecessary, we need not mention it in passive voice.

Ex: People speak English all over the world. (A.V)
English is spoken all over the world. (P.V)

The following four tenses cannot be changed into passive voice.

1) Future continuous tense
2) Present perfect continuous tense
3) Past perfect continuous tense
4) Future perfect continuous tense

→ In case of two objects (Direct object and Indirect object), Indirect object can be made the subject of the passive voice.

S V I.O. D.O.

Ex: They informed him the matter (A.V.)
He was informed the matter by him. (P.V.)

Changing Imperatives into P.V.
Let - Sub - be - v_3
(Commands /Orders)

Remember this.
Let this be remembered.
Pick up the stick.
Let the stick be picked up.

→ **(Requests)**
Please take your seat. (A.V.)
You are requested to take your seat. (P.V.)
Kindly grant me leave. (A.V.)
You are requested to grant me leave. (P.V.)

→ **(Advice)**
Study well (A.V.)
You are advised to study well. (P.V.)
Consult the doctor. (A.V.)
You are advised to consult the doctor. (P.V.)

Changing Infinitives and Gerunds

I want to buy a car (A.V.)
I want a car to be bought (P.V.)
She will have to complete the work (A.V.)
The work will have to be completed by her (P.V.)

Previous & Practice Questions

1. Identify the active form of the sentence. ***(TET-2014)***
"She likes being admired".
1) She likes to admiring others
2) She likes admiring others
3) She likes people admiring her
4) She would like if she admired others.

2. Identify the passive form of the sentence. ***(AP TET-2015)***
Everyone in the village liked Rip.
1) Rip liked everyone in the village
2) Rip was liked by everyone in the village
3) Everyone liked Rip
4) Rip was being liked by every one in the village

3. Identify the correct passive sentence. ***(TS TET-2017)***
1) A nice house is had by them
2) I am not fitted by my shoes
3) A Greek goddess is resembled by Sriya
4) The furniture was broken up for firewood

4. Identify the correct passive voice for the following sentence.
(TSPSC Gurukulam - 2017)
All the ministers will see the PM off at the airport.
1) The PM will seen be off at the air port by all the ministers
2) The PM will be see off by all the ministers at the airport
3) The PM will be seen off by all the ministers at the airport
4) The PM will be saw off all the ministers at the airport

5. How did you break this glass without using any tool?
(TSPSC Gurukulam - 2017)
1) How did the glass be broken without using any tool?
2) How is this glass broken by you without using any tool?
3) How would be this glass broken without using any tool?
4) How was this glass broken by you without using any tool?

6. The matter will have to be dealt with urgently.
1) We have to dealt with the matter urgently
2) We had to deal with the matter urgently
3) We will have to deal with the matter urgently
4) We will have to dealt with the matter urgently

KEY

1) 3 2) 2 3) 4 4) 3 5) 4 6) 3.


ప్రసారశాఖ డిడిపై కలెక్టర్ ఆగ్రహం

– అక్రమాలపై విచారణ, రికార్డులు సీజ్

– జిల్లా కలెక్టర్‌ను కోరిన జర్నలిస్టుల సంఘాలు



కలెక్టర్‌ను కోరుతున్న జర్నలిస్టు సంఘాల నాయకులు



రికార్డులు తీసుకవస్తున్న సిబ్బంది







నిజామాబాద్ టౌన్, జనవరి 2 మనంన్యూస్: మంగళవారం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిడి మూర్తుజాపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ బస్‌పాస్ వ్యవహారంపై కలెక్టరేట్ ఎవో శ్రీధర్‌తో విచారణ చేయించాలని, రికార్డులను ప్రచారశాఖ వాహనంపై అప్పజెప్పడం విశేషం. బస్‌పాస్‌ల వ్యవహారంపై స్లిప్‌లు జర్నలిస్టులకు ఇవ్వడం, రాష్ట్రంలో లేనిది నిజామాబాద్‌లో ప్రత్యేకంగా ఎందుకని క లెక్టర్ డిడిని ప్రశ్నించారు. డిడిని సరెండర్ చేస్తూ క్రమశిక్షణ చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర అధికారులకు సరెండర్ సిఫారస్ చేశారని అధికారులు విన్నవించారు.

రక్తదానం చేసిన జర్నలిస్టులు



రక్తదానం చేస్తున్న జర్నలిస్టులు

నిజామాబాద్ టౌన్, జనవరి 2 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణంలోని జర్నలిస్టులు ఫోన్‌లో రక్తదానం అవసరమని మెస్సేజ్ పంపిణీ వారికి జర్నలిస్టులు రక్తదానం చేయడం అందరికి ఆదర్శమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రాణదాతలుగా నిలుస్తున్నారని రక్తం తీసుకున్న వారు అభినందిస్తున్నారు. రక్తదానం చేసిన వారిలో జర్నలిస్టులు గంగాదాస్, ఆడెపు శ్రీనివాస్, సుభాష్ వాగ్మారే, పాకాల నర్సింహులు ఉండటం విశేషం.


వీడిసి భవనానికి భూమి పూజ



ఇందల్వాయి, జనవరి 02, మనం న్యూస్ః ఇందల్వాయి మండల పరిధిలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో మంగళవారం విడిసి కమ్యూనిటి భవనానికి బాజిరెడ్డి జగన్ భూమి పూజ చేశారు. అనంతరం జగన్ మాట్లాడుతూ చంద్రయాన్‌పల్లి గ్రామంలో విడిసి భవనానికి ఎంపి లాడ్స్ కోటా కింద రూ.5 లక్షలు నిధులు మంజూరయ్యాయని, తెలుపుతు తెలిపారు. రూ.5 లక్షల నిధులు కేటాయించిన ఎంపి కవితకి ప్రత్యేక ధాన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ధాపరి ఇందిర లక్ష్మి నర్సయ్య, సర్పంచ్ అరటి బాలవ్వ గ్రామ ప్రజలు, తెరాస నాయకులు పాల్గొన్నారు.

యాదాద్రి కవి సమ్మేళనం 108 మంది కవులు

– కవి రమణాచారి గంట్యాల ప్రసాద్



కవి రమణాచారి, గంట్యాల ప్రసాద్

నిజామాబాద్ టౌన్, జనవరి 2 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణం నుంచి జనవరి 21, 2018 తేదీన యాదాద్రి జిల్లాలో శిలశిల్పం అనే కార్యక్రమానికి నిజామాబాద్ నుంచి 108 కవులు రిజిస్ట్రేషన్ డిసెంబర్ 31వరకు పూర్తి చేసుకున్నారని కవులు కె.వి. రమణాచారి, గంట్యాల ప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమానికి ఉదయ కళానిధి గణేష్ గౌడ్‌లు కవి సమ్మేళనం నిర్వహిస్తున్నారని, 1116 శిల్పంపై కవితాంజలి అనే గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, పర్యవేక్షకులుగా నరేషాచార్యులు ఉన్నారని, ఈకవిసమ్మేళనంలో పాల్గొన్న కవులకు మూడు ప్రపంచ రికార్డులు శాలువా, మెమోంటో సన్మానం, భోజన వసతులు కల్పించామని గంట్యాల వివరించారు.

బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ పార్టీల దిష్టిబొమ్మ దహనం

– దళితులపై దాడులు ఆపాలి దండివెంకట్

నిజామాబాద్ టౌన్, జనవరి 2 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా, ధర్నాచౌక్‌లో భారతీయ జనతా పార్టీ, రాష్ట్రీయ సేవసంఘ్ పార్టీల దిష్టిబొమ్మను 4 దళిత సంఘాలు ఆద్వర్యంలో నిరసన తెలుపుతూ దళితులపై అగ్రవర్ణాల వారు దాడులు ఆపాలని దండి వెంకట్, వివిధ దళిత సంఘాలు నాయకులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు నాగభూషణం ప్రసంగంలో మహరాష్ట్రలోని కారేగాంలో దళితులపై రాళ్ళతో దాడులు మళ్ళీ చేస్తే ప్రతిఘటిస్తామని దెబ్బకు దెబ్బ తీస్తామని సంఘాల నాయకులు హెచ్చరించారు.



దిష్టిబొమ్మ దహనంచేస్తున్న దళిత సంఘాలు

ఉచిత విద్యుత్ నిధులు కేంద్రానివే



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

ఇందల్వాయి, జనవరి 02, మనం న్యూస్ః ందల్వాయి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్ మొత్తం కేంద్ర ప్రభుత్వం కేటాయించారని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులే అని చెప్పుకోవడం సిగ్గు చేటుగా ఉందన్నారు. కేంద్రం కేటాయించిన నిధులపై తెలంగాణ నాయకులు మా నిధులే అని చెప్పుకోవడం సబబు కాదన్నారు. మా నిధులే అని చెప్పుకోవడం సబబు కాదన్నారు. రాష్ట్ర ప్రజలను కేవలం రానున్న ఓట్ల కోసం మభ్యపడుతున్నారని, తెలంగాణ ప్రజలకు ఎవరు ఏ నిధులు కేటాయించారో బాగా తెలుసన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి భారీ మెజార్టీలో గెలుస్తుందని మా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాయిడి రాజన్న, సాయిలు, సురేష్, కె.పి.రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్ల నిరసన ర్యాలీ, ధర్నా

- ఎన్ఎంసి ముద్దు ఎంసిఐ వద్దు
- డాక్టర్ల డిమాండ్



ఇన్‌చార్జి కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న డాక్టర్లు







ర్యాలీ, ధర్నా చేస్తున్న డాక్టర్లు

నిజామాబాద్ టౌన్, జనవరి 2 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణంలో మంగళవారం ప్రైవేట్ ఆసుపత్రి నిర్వహిస్తున్న డాక్టర్లు, కేంద్ర ప్రభుత్వ ప్రయత్నానికి నిరసనగా, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కాలేజి నుంచి డాక్టర్లు మెడికొస్టూడెంట్లు భారీ ఎత్తున ర్యాలీ నిరసన తెలుపుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ రవీందర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ద్వారా తేనున్న ఆర్డినెన్స్ డాక్టర్ల ఆసుపత్రుల భవిష్యత్‌కు హానికరంగా మారుతుందని, ఆయుష్ డాక్టర్లతో సమానంగా అందరి డాక్టర్లను చూడవద్దని ప్రైవేట్ ఆసుపత్రిపైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా చూస్తున్నాయని, ఈ కార్యక్రమాలు ప్రభుత్వాలు స్పందించకపోతే దేశ వ్యాప్తంగా, జాతీయస్థాయిలో బ్లాకడేలుగా పోరాటా ఉద్యమాలు చేస్తామని, నిరసన కార్యక్రమాలతో ప్రభుత్వాలను స్తంభింపజేస్తామని ప్రభుత్వాలను డాక్టర్లు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్లు లక్ష్మీనారాయణ, డాక్టర్ బాపురెడ్డి, డాక్టర్ కవితారెడ్డి, డాక్టర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ ముత్తన్న, డాక్టర్ కౌలయ్య, డాక్టర్ నీలి రాంచందర్, డాక్టర్ భూంరెడ్డి తదితర డాక్టర్లు పాల్గొన్నారు.

ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది

– కష్టపడి పనిచేసి సంగారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించిన ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

సంగారెడ్డి, జనవరి 2, మనం న్యూస్ బ్యూరోః నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది జిల్లా ఎస్పీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి కి కేక్ కట్ చేయించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అందరూ కష్టపడి పనిచేసి సంగారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఓ షేక్ హైదర్, డిపిఓ డ్రిస్టిక్ట్ ప్రెసిడెంట్ నాగరాజు, జనరల్ సెక్రెటరీ సలీం, జాయింట్ సెక్రెటరీ సంతోష్ సింగ్, ఆర్గనైసింగ్ సెక్రటరీ వాల్యా నాయక్, ట్రెజరర్ సౌజన్య, సూపరింటెండెంట్ సిరాజుద్దీన్, ఎస్‌బి ఎస్ఐ దశరథ్, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతు పుష్పగుచ్ఛం సమర్పిస్తున్న దృశ్యం

పోస్ట్‌మెన్ నజీర్ అహ్మద్‌కు ఘన సన్మానం



హత్నూర, జనవరి 2 (మనం న్యూస్)ః మండల కేంద్రమైన హత్నూరలో ఇప్పటి వరకు తంతి తపాలా శాఖలో విధులు నిర్వర్తించిన నజీర్ అహ్మద్క్ మంగళవారం దౌల్తాబాద్లో ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన నజీర్ అహ్మద్‌ను శాలువా, పూలమాలలతో ఆయన సహోద్యోగులు సత్కరించారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్‌ఖాన్‌పేట ఎస్‌పీఎం వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇవాళ మనం ఆస్వాదిస్తున్న శాస్త్ర సాంకేతిక రంగం లేని రజుల్లో తంతి తపాలా శాఖ ప్రజలకు అందించిన సేవల్లో నజీర్ అహ్మద్ కృషి శ్లాఘనీయమన్నారు. గత ముప్పై ఏళ్లకు పైగా సైకిల్ పైనే క్రమం తప్పకుండా విధులు నిర్వర్తించి మంచి పేరు తెచ్చుకున్న నజీర్ అహ్మద్ ఇప్పుడు పదవి విరమణ పొంది ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవనం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంజనేయులు సభాధ్యక్షత వహించగా మెయిల్ వర్కర్ ఆజంబాబు, సిబ్బంది చందర్ రావు, లక్ష్మీనారాయణ, రమేష్, రాజెందర్, అనూష, యాదమ్మ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



పూజలు చేస్తున్న స్వాములు

పెద్దశంకరంపేట , జనవరి 2 , మనం న్యూస్ , స్వామియే శరణం అయ్యప్ప అంటు శరణు ఘోషలతో పేట మారుమ్రోగిపోయింది. అయ్యప్ప భక్తులు చేపడుతున్న పడి పూజ కార్యక్రమాలు అందరికి ఆకట్టుకున్నాయి.అయ్యప్ప భజనలు , కీర్తనలతో సందడి నెలకోంది.మంగళవారం పేటలోని ప్రియాంక కాలనీలో గురుస్వామి రామచంద్రా చారి ఆధ్వర్యంలో భానుగౌడ్ స్వామి ఇంట్లో పడి పూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు , అయ్యప్పలు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

ప్రారంభమైన శివ దీక్షలు



శివ స్వాములు

పెద్దశంకరంపేట , జనవరి 2 , మనం న్యూస్ , పేట మండలంలో శివ ధీక్షలు ప్రారంభమయ్యాయి.సోమ , మంగళవారాల్లో అధిక సంఖ్యలో భక్తులు శివ మాలాధరణ చేపట్టారు.పేటలోని విఠలేశ్వరాలయంతో పాటు కోప్పోల్ ఉమా సంఘమేశ్వర దేవాలయంలో గురుస్వాములు భాస్కర్ , సంగప్పలు , మాలాధరణ చేపట్టారు.శివరాత్రి భక్తులు ధీక్షలు చేపట్టానున్నారు.

యాసంగికి నీటి విడుదల

పుల్కల్, జనవరి 2 (మనం న్యూస్)ః రైతులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఆశ నెరవేరపోతుంది. నేడు ఉదయం 11 గంటలకు యాసంగి పంటలకు నీటిని విడుదల చేసేందుకు అందోల్ ఎమ్మెల్యే బాబు మోహన్ వస్తున్నారని సీడీసీ డైరెక్టర్ జైపాల్ నాయక్ తెలిపారు.

కలెక్టర్‌కు మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్



కలెక్టర్ మాణిక్ రాజ్ కణ్ణన్‌కు మొక్కను అందిస్తున్న సర్పంచ్

హత్నూర, జనవరి 2 (మనం న్యూస్)ః నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మంగళవారం హత్నూర సర్పంచ్ బాది జయశ్రీ–శివశంకర్ రావు జిల్లా కలెక్టర్ మాణిక్ రాజ్ కణ్ణన్‌కు మొక్కను బహూకరించారు. నూతన సంవత్సరంలో పరిపాలన అంతా శుభప్రదంగా సాగాలని కలెక్టర్త్ కోరినట్లు ఆమె ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆమె వెంట తెరాస నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన సిద్దిపేటగా మారుద్దాం

- ట్యాంక్‌బండ్ మనందరిది.. స్వచ్ఛత పాటించండి - కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ సిబ్బంది


మినీట్యాంక్‌బండ్‌పై పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్




-కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ సిబ్బంది

సిద్దిపేట టౌన్, జనవరి 2, మనం న్యూస్ః కోమటిచెరువు సందర్శనకు వచ్చే ప్రజలు చెత్తాచెదారం కిందపడవేయకుండా ఏర్పాటు చేసినటువంటి డస్ట్‌బిన్‌లను ఉపయోగించాలని మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. మంగళవారం ఉదయం ఆయన మంత్రి ఓఎస్‌డి బాల్‌రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, స్వచ్ఛ సర్వేక్షన్ 2018 నోడల్ అధికారి లక్ష్మణ్‌లతో కలిసి స్వచ్ఛ సర్వేక్షన్ 2018పై కోమటిచెరువు సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మినీ ట్యాంక్‌బండ్ సందర్శనకు విచ్చేసిన ప్రజలకు స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన కల్పించారు. అనంతరం అడ్వెంచర్ పార్కులో జరుగుతున్న పనులను సమీక్షించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈ నూతన సంవత్సరం సిద్దిపేట మరిన్ని విజయాలను సాధించాలని మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసినవారిలో ఆర్‌ఐ కృష్ణ, కనకయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ , బాలకృష్ణ,శ్రీనివాస్‌రెడ్డి,రఘువరణ్,రామకృష్ణలు ఉన్నారు.

ప్రజల గుండెల్లో కేసీఆర్‌కు చిరస్థానం

- శ్రీ చక్ర సేవా సమితి కోమటిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

దుబ్బాక, జనవరి 2, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నో రకాలుగా అభివృద్ధి పరిచి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని శ్రీ చక్ర సేవా సమితి వ్యవస్థాపకులు కోమటిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో శ్రీ చక్ర సేవా సమితి 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమాట ప్రకారం రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు అందించి రైతుల గుండెల్లో గూడుకట్టుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దుబ్బాకలో విద్యనభ్యసించి దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుండడం ఎంతో సంతోషకరమన్నారు. కొంత మంది ప్రతిపక్ష నాయకులు ప్రజలను మోసగించేందుకు మళ్ళీ తెరపైకి వస్తున్నారని, అలాంటి నాయకులకు బుద్ధిచెప్పేందుకు టీఆర్‌ఎస్ కార్యకర్తలు కంకణం కట్టుకోవాలన్నారు.

-సీనియర్ నాయకులకు సన్మానం



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బాల్య మిత్రుడు, టీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళికి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శ్రీ చక్ర సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటనర్సింహారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు, ఉద్యమానికి రాజమౌళి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ నరేష్, ఇస్తారిగల్ల ఎల్లం, శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, దుబ్బాక మండల ఆయా గ్రామాల యువకులు పాల్గొన్నారు.

టీమాస్ సదస్సును జయప్రదం చేయండి

టేక్మాల్ , జనవరి 2 , మనం న్యూస్ , ఈ నెల 7 వ తేదిన నిర్వహించే టేక్మాల్ మండల టి మాస్ సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి నర్సమ్మ పిలుపునిచ్చారు.టేక్మాల్ మార్కెట్ ఆవరణలో మండల సామాజిక , ప్రజా సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆమే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని దళితులకు , నిరుద్యోగులకు , కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు , విద్యార్థులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారానికై , స్థానిక సమస్యల పోరాటానికై టి మాస్‌గా ఏర్పడి ప్రజా , సామాజిక సంఘాల సమస్యలే ఎజెండాగా పని చేస్తున్నామన్నారు.టేక్మాల్ మండల కేంద్రంలో 7వ తేదిన జరిగే టి మాస్ సదస్సుకు రైతులు, అన్ని సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కోశాధికారి నర్సమ్మ

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

ఝరాసంగం, జనవరి 2, మనం న్యూస్ఃమొట్టమొదటి భారతీయ ఉపాధ్యాయురాలుగా పేరొందిన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు పూలే జీవిత చరిత్రపై వ్యాస రచన పోటీలను స్వేరోస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని విజ్ఞాన్‌జ్యోతి మాడల్ స్కూల్‌లో విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జిల్లా అధ్యక్షుడు రత్నం చేతుల మీదుగా విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను బహుమతులుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సావిత్రి బాయి పూలే అనాటి కాలంలో సమాజానికి అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్‌మెంటు నాగన్న, ఇర్ఫాన్, ఉపాధ్యాయులు రమేష్, సుజాత, హేమలత, జ్యోతి, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతి అందిస్తున్న దృశ్యం

కొండపాకలో ఏసీపీ విచారణ

కొండపాక, జనవరి 2, మనం న్యూస్ః మండల కేంద్రమైన కొండపాకలో గత నాలుగు రోజుల క్రితం జరిగిన అల్లర్ల సందర్భంగా గజ్వేల్ ఏసిపి బాలాజీ నాయక్ విచారణ చేపట్టారు. నాలుగు రోజుల క్రితం రెండు కులాల మధ్య చెలరేగిన అల్లర్లకు సంబంధించి ఇరువర్గాల వారు ఘర్షణకు దిగారు. ఘర్షణ సందర్భంగా జరిగిన ఫిర్యాదుల మేరకు మంగళవారంనాడు ఏసిపి గ్రామానికి చేరుకొని పలువురిని విచారించారు.

నేడు రామలింగేశ్వర స్వామి ఆలయంలో వేలంపాట

దుబ్బాక రూరల్, జనవరి 2, మనం న్యూస్ః దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన కూడవెల్లి రామలింగేశ్వర స్వామి మాఘమాస జాతర ఈనెల 16వ తేదిన ప్రారంభం కానున్నందున ఆలయ సమీపంలో నూనె గురుగులు, పుట్నాలు, ప్యాలాలు, లడ్డు, పులిహోర ప్రసాదానికి సంబంధించిన బహిరంగ వేలంపాట 3/1/2018 బుధవారం నాడు మధ్యాహ్నం 12:30 గంటలకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో రామలింగేశ్వర స్వామి సన్నిధిలో బహిరంగ వేలంపాట నిర్వహించబడుతుందని ఆలయ ఈఓ శ్రీనివాస్‌శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనేవారు కొబ్బరికాయలు, నూనె గురుగులు, ప్యాలాలు, పుట్నాలు, పులిహోర, లడ్డు, సైకిల్ మోటారు పార్కింగ్ వాటికై రూ. 5 వేల దరావత్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవల్సిందిగా కోరారు. వేలంపాటలో చేజిక్కించుకున్నవారు ఆలయ కమిటీ తీర్మానం మేరకే విక్రయించాలని వారు తెలిపారు.

ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి



జగదేవ్‌పూర్, జనవరి 2, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల పరిధిలోని పీర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం రోజున గ్రామ సర్పంచ్ రాజా రవిందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత సంవత్సరం లాగానేత ఈ సంవత్సరంలో కూడా అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నా మన్నారు. అనంతరం పాఠశాలలో కేకు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ కనకయ్య, వైస్ చైర్మన్ లలిత, హెచ్‌ఎం ప్రవీణ్‌రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

వేములఘాట్ గ్రామస్థులు



తొగుట, జనవరి 2, మనం న్యూస్ః మండలంలోని మల్లన్నసాగర్ ముంపు గ్రామమైన వేములఘాట్‌లో మంగళవారం రిలేదీక్షలు మంగళవారం 577వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వారి గ్రామాన్ని మల్లన్నసాగర్ ముంపులో వదులుకునే ప్రసక్తే లేదని వేములఘాట్ గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా వారికి న్యాయం జరిగే వరకు వారి పోరాటాన్ని ఇలాగే కొనసాగిస్తామన్నారు. ఈ దీక్షల్లో నాగయ్య, నర్సింహారెడ్డి, లింగారెడ్డి, పాపయ్య, బిక్షపతి, సత్తయ్యలు పాల్గొన్నారు.

పీఆర్‌టియు టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ




తొగుట, జనవరి 2, మనం న్యూస్ః తొగుట మండల వనరుల కేంద్రంలో మంగళవారం ఎంఇఓ యాదవరెడ్డి పిఆర్‌టియు టిఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, జనరల్ సెక్రటరీ రాంచంద్రారెడ్డి, నాయకులు ఎం. లక్ష్మారెడ్డి, వి. పద్మ, జైపాల్‌రెడ్డి, రమేష్, మల్లారెడ్డి, వాసుదేవరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర ''రెవెన్యూ డైరీ'' ని ఆవిష్కరించిన కలెక్టర్



''రెవెన్యూ డైరీ'' లను ప్రారంభిస్తున్న కలెక్టర్ మాణిక్‌రాజ్‌కణ్ణన్



''రెవెన్యూడైరీ''లను ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్ వాసం వెకంటేశ్వర్లు

సంగారెడ్డి, జనవరి 2, మనం న్యూస్ బ్యూరో: తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ ఆసోషియేషన్ సంగారెడ్డి జిల్లా ''రెవెన్యూ డైరీ'' ని నేడు అనగా ఈ నెల మంగళవారం రోజున స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్ సంయుక్త కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్ సంయుక్త కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా లో రెవెన్యూ ఉద్యోగులు రాత్రి పగలు తేడ లేకుంగా భూ ప్రక్షాళన కార్యక్రమం విజయవంతముగా పూర్తీ చేయడం జరిగినది అన్నారు. రెవెన్యూ అకాడమి ని ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమము లో తెలంగాణ రెవెన్యు ఎంప్లయ్ సర్వీసెస్ అసోసియేషన్, జిల్లా కార్యదర్శి బొమ్మ రాములు, కోశాధికారి గోపాల్, సహా అధ్యక్షులు షఫీ, కార్య నిర్వహక కార్యదర్శులు బి. విజయ్ కుమార్, కె. వినయ్ కుమార్, మిట్టపల్లి వరప్రసాద్, నాయకులు శ్రీనివాస్, తెలంగాణ రెవెన్యూ ఎంప్లయ్ సర్వీసెన్ అసోసియేషన్ సంగారెడ్డి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వీరేశం, బాలరాజు, జహీరాబాద్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దశరథ్ సింగ్, విజయ్ కుమర్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు గుండెరావు, సయ్యద్ ఉమర్ పాషా, నాయకులు, బి. కిషోర్, నాగరాజు రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వరిగుంతంలో దొంగతనాలు , బాల్యవివాహాలపై అవగాహ‌ణ సదస్సు

కొల్చారం , జనవరి 2 , మనం న్యూస్ : గ్రామంలో దొంగతనాలు , బాల్య వివాహాలు , సైబర్ నేరాలపై ఎస్సై పెంటయ్య అవగాహణ సదస్సు నిర్వహించారు.మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో మంగళవారం గ్రామాలలో జరుగుతున్న దొంగతనాలు , భాల్యవివాహాలపై సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సుకు ముఖ్యఅథితిగా ఎస్సై పెంటయ్య హాజరై మాట్లాడుతూ గ్రామాలలో దొంగతనాలు జరుగకుండా గ్రామ కమిటీల ధ్వారా గట్టి నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.గ్రామంలో అపరిచిత వ్యక్తులు అనుమానంగా సంచరిస్తున్నట్లు కనిపిస్తే తక్షణమే పోలిసులకు సమాచారం అందించాలని సూచించారు.గ్రామంలో 18 సంవత్సరాలు నిండకుండా అమ్మయికి , 21 సంవత్సరాలు నిండకుండా అబ్బాయికి వివాహం జరుపుతున్నట్లైతే వెంటనే సంబందిత శాఖ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.పెళ్ళిడు రాకముందు పెళ్ళి చేస్తే వారి జీవితాలు నాశనమవుతాయి దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు పెళ్ళిడు తరువాతనే వివాహం చేయాలని అన్నారు.అంతే కాకుండా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమంలో విపిఓ మహేందర్ , అశ్వాక్ , లక్ష్మా గౌడ్ , నర్సింలు గౌడ్ తదితరులున్నారు.



అవగాహణ కల్పిస్తున్న దృశ్యం

అయ్యప్ప 18వ మహా పడిపూజ







సంగారెడ్డి, జనవరి 2, మనం న్యూస్: సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో గల అయ్యప్ప మందిరం దగ్గరలోని అప్పా వాటర్ ఫ్లాంట్‌లో మంగళవారం అయ్యప్ప 18వ మహా పడిపూజ నిర్వహించారు. పూరోహితులు గంగాధర్ శర్మ, శ్రీశైలం గురుస్వామి, ప్రకాష్ గురుస్వామి, సతీష్ గురుస్వామిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పూజలో అయ్యప్ప స్వామికి కుంభాభిషేకాలు నిర్వహించి భక్తి పరవశ్యం లో తెలిపోయారు. ఈ పూజా కార్యక్రమం గంగాధర్ నివాసంలో జరిపారు. ఈ పూజలకు అయ్యప్పలు, ప్రక్క గ్రామానుండి కూడా తరలి రావడం విశేషం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురుస్వామలు రాము, ప్రకాష్, పవన్, ఉదయ్, కిష్టరెడ్డి, మురళి తదితర గురుస్వామలు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల విమర్శలు అర్ధరహితం

–టీఆర్‌ఎస్‌వి రాష్ట నాయకుడు మాదాసు శ్రీనివాస్



మాట్లాడుతున్న మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, జనవరి 2, మనం న్యూస్: గత ప్రభుత్వాల హయాంలో రైతు లకు విద్యుత్ కోతల వలనే పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్య చేసు కున్నారని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరాను అందించే ప్ర యత్నం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీ నేతలు కనుమరుగయ్యే పరిస్థితి ఉండ డంతో టీఆర్‌ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని టీఆర్‌ఎస్‌వి రాష్ట్ర నాయకుడు మాదాసు శ్రీనివాస్ విమర్శించారు. రైతు సంక్షేమమే ద్యేయం గా తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఉచిత 24 గంటల విద్యుత్, పెట్టుబడి కోసం ఎకరానికి రూ. 8 వేలతోపాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేం దుకు ఇ–పాస్ విధానంతో ఎరువులు, పండించిన పంటల కోసం గోదా ములను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రాబోయే రోజుల్లో ప్రతిపక్ష పార్టీలు గల్లంతవ్వడం ఖాయమని మాదాసు శ్రీనివాస్ అన్నారు. రైతులకు ఉచిత 24 గంటల విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయడం వల్ల రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తూ తెలంగాణ ప్రభుత్వం కోసం మద్ధతు పలుకుతున్నారని, రైతు సంక్షేమం కోసం పని చేస్తున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వం వైపే తెలంగాణ ప్రజలు మొగ్గుచూపుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాల రమేష్‌గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు హైమద్, లింగం, నిజాం పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు




వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

టేక్మాల్ , జనవరి 2, మనం న్యూస్ , మండల కేంద్రమైన టేక్మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను విధ్యార్థుల మధ్య ఘనంగా జరుపుకున్నారు.పాఠశాల ప్రదానోపాధ్యాయులు మిజ్బావోద్దిన్ 2018 సంవత్సరానికి సంబందించిన కేకును కట్ చేసి విద్యార్థులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సర వేడుకలను ఉపాద్యాయులు, ఢిధ్యార్థులు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.

ప్రజారోగ్య పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షునిగా రమేశ్

హుస్నాబాద్, జనవరి 2, మనం న్యూస్: తెలంగాణ ప్రజా ఆరోగ్య పరిరక్షణ సంఘం జిల్లా అద్యక్షునిగా అక్కన్నపేట మండలంలోని గద్దల రమేశ్‌ను ఎంపిక చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అద్యక్షుడు తిప్పారపు సంపతి మంగళవారం ఉత్వర్వులు జారీ చేశారు.



గద్దల రమేశ్ (ఫైల్‌ఫోటో)

చిలిప్‌చేడ్ మండలంలోని అంగంవాడీల సమావేశం



చిలిప్‌చెడ్ , జనవరి 2 , మనం న్యూస్ , మండల ఫరిధిలోని అన్ని గ్రామాల అంగంన్‌వాడి టీచర్‌లతో మంగళవారం నాడు ఐసిడియస్ సూపర్‌వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆమె మాట్టాడుతూ పిల్లలు సక్రమంగా వస్తున్నారా రాని పిల్లలను అంగంవాడి కేంధ్రానికి తీసుకోరావాలని సుచించారు.గర్బిణి స్రీలకు బాలింతలకు పౌష్ఠికాహారం సక్రమంగా అందించాలని ఆమె తెలిపారు.అన్ని గ్రామాల రికార్డులను పరిశీలించారు.అంగంవాడిలు పత్యేక శ్రద్ధ తీసుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అంగంన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సహాయ సహకారాలు ప్రజలకు చేరాలి



మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి సృజన, పాల్గొన్న న్యాయవాదులు

- జిల్లా న్యాయమూర్తి సృజన



నిజామాబాద్ టౌన్, జనవరి 2 మనం న్యూస్: నిజామాబాద్ పట్టణంలో మంగళ వారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ, బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో న్యాయ వాదులకు, లీగల్ క్లినిక్ న్యాయవాదులకు చట్టాల అమలుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు జిల్లా న్యాయమూర్తికి సుజన ప్రసంగంలో కోర్టుల్లో న్యాయమూర్తులు కేసుల్లో సత్వర పరిష్కారం చేయాలని, అవగాహన సదస్సు లు నిర్వహించాలని, సమస్యల పరి ష్కారా లలో సహాయ సహకారాలు అందిం చాలని, న్యాయవాదులను, న్యాయమూ ర్తులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో న్యాయ మూర్తులు సుజన, ఉదయ్ కుమార్, సుదర్శన్, శ్రీని వాస్ శివరాం, ఎస్‌విపి సూర్య చంద్రకళ, అఫ్రోజ్ అక్తర్, మేరి సారా దాన మ్మ, జావి ద్‌పాషా,రామ లిం గం, కుమారి చందన, పాల్గొనగా జిల్లా బార్ అసో సియేషన్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, సీని యర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని కలిసిన పెర్కిట్ పంచాయతీ పాలకవర్గం


ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి పుష్పగుచ్చం ఇస్తున్న పంచాయతీ పాలకవర్గసభ్యులు

ఆర్మూర్ ప్రతినిధి, జనవరి 2 మనం న్యూస్ : ఆర్మూర్ మండలం పెర్కిట్ కొటార్మూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని హైదరాబాద్‌లోని తన స్వగృహంలో మంగళవారం కలిశారు. పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో నెలకొన్న పలు అభివృద్ధి పనులపై సమీక్షించడం జరిగింది. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వార్డుసభ్యులు కామని నరేష్, నారాగౌడ్; గంగా. దర్‌గౌడ్, పుచ్చుల మోహన్, ఉబెదుల్లా, టీఆర్‌ఎస్‌నాయకులు లక్కరం నారాయణ, నూనె నరేష్, జగత్‌రెడ్డి, ఇంతియాజ్, సాయిలు, లింబాగౌడ్ పాల్గొన్నారు.

అధికారులను అభినందించిన కలెక్టర్

- గ్రేండ్ వాటర్ జగన్నాధరావు, ఇరిగేషన్ కృష్ణారావు

నిజామాబాద్ టౌన్, జనవరి 2 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణంలో ప్రగతిభవన్ సమావేశపు హాలులో ప్రజావాణి జిల్లా అధికారులు పాల్గొంటారు.

ఈసమావేశంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు.

వచ్చే ఎండకాలంలో తాగునీరు, సాగునీరు వ్యవసాయానికి ప్రణాళికలు తయారు చేసుకోవాలని, ప్రజలకు ఏకష్టం రాకుండా చూసుకోవాలని శుభాకాంక్షలు అధికారుల నుంచి అందుకొని అభివృద్ధి చేయాలని కోరారు.

న్యాయవాది 'టక్కర్'ను అభినందించిన న్యాయమూర్తులు



నిజామాబాద్ టౌన్, జనవరి 2 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణంలో మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో సీనియర్ న్యాయవాది (టక్కర్) ప్రొద్దుటూరి హన్మంత్ రెడ్డి 66వ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేయించి న్యాయమూర్తులు సేవాసహకారాలు అందించాలని అందరూ అభినందించారు. ఈకేక్ కట్ జిల్లా న్యాయవాదుల సంఘం కార్యవర్గం రాజేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, న్యాయవాదులు (సీనియర్లు) ఘనంగా వేడుకలు నిర్వహించి ఆశీర్వదించారు.

కళాశాలలు యుటిలైజేషన్ సర్టిఫికేట్‌ను సమర్పించాలి

కామారెడ్డి ప్రతినిధి, జనవరి 02, మనం న్యూస్ : కామారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, జూనియర్, డిగ్రీ, పిజి, బిఇడి కళాశాల ప్రధానాచార్యులు 2014-15, 2015-16, 2016-17 సంబంధించిన బిసి, ఇబిసి విద్యార్థుల ధరఖాస్తు ఫారములను చాలా కళాశాలలు ఇంకా పూర్తి స్తాయిలో సమర్పించడం లేదని జిల్లా వెనుకబడిన అధికారి తెలిపారు. కావున అన్ని కళాశాలల ప్రధానాచార్యులు వారి వారి కళాశాలలకు సంబందించి ఇంకా సమర్పించని ధరఖాస్తులన్నింటిని వెంటనే జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, కార్యాలయం, కామారెడ్డి నందు ఈ నెల 1న సాయంత్రం 5 గంటల వరకు సమర్పించవలసిందిగా ఆయన కోరారు. తదుపరి వచ్చిన ధరఖాస్తులను తీసుకోనబడవని, ఇట్టి విషయంలో విద్యార్థులకు జరుగు అసౌకర్యములకు కళాశాల యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించవలసియుండునని ఆయన అన్నారు. అదే విధంగా 2016-17 సంవత్సరంనకు బిసి, ఇబిసి విద్యార్థులకు నేటి వరకు మంజూరు చేసిన ఫీజు రియంబర్స్‌మెంటుకు సంబంధించి యుటిలైజేషన్ సర్టిఫికేట్‌ను ఈ కార్యాలయం నందు సమర్పించాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన సంఘం సభ్యులు



ఆర్మూర్ ప్రతినిధి, జనవరి 2 మనంన్యూస్: మాక్లూర్ మండలంలో బంజా ర భవన్ నిర్మాణానికి సహ కరించి 50 లక్షల రూపాయల నిధులు అందించిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించారు.

బంజరా భవ న్ నిర్మాణా నికి కృషి చేసిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి సంఘం సభ్యులు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బంజరా సేవ సంఘం సభ్యులు ఉన్నారు.